




# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY

PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి బుధవారం 23 ఫిబ్రవరి 2022 సంపుటి: 03 సంచిక: 169 పేజీలు: 4 వెల: రూ 3-00

## నెల్లూరులోని నివాసంలో గౌతమ్‌రెడ్డి భౌతికకాయం



నెల్లూరు: అమెరికా నుంచి మంగళవారం రాత్రి వరకు గౌతమ్‌రెడ్డి కుమారుడు అర్జున్‌రెడ్డి నెల్లూరు చేరుకోనున్నారు. రాత్రి 7 గంటలకు చెన్నై విమానాశ్రయానికి రానున్న అర్జున్ రెడ్డి.. చెన్నై నుంచి రోడ్డు మార్గంలో నెల్లూరు చేరుకుంటారు. మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి భౌతికి కాయానికి ఏపీపీఎస్సీ ఛైర్మన్ గౌతమ్ సవాంగ్, స్పెషల్ సీఎస్ పూనమ్ మాలకొండయ్య నివాళులు అర్పించారు.రేపు (బుధవారం) దివంగత మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి అంత్యక్రియల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొననున్నారు. ఉదయం 10 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్ట్ నుంచి కడప వెళ్లి అక్కడి నుంచి హెలికాప్టర్‌లో ఉదయగిరికి సీఎం జగన్‌కు చేరుకోనున్నారు. ఉదయగిరి మేకపాటి రాజమోహన్‌రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్(మెరిట్స్) వద్ద జరిగే అంత్యక్రియల్లో పాల్గొంటారు. అనంతరం సీఎం జగన్ మధ్యాహ్నం తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు. ఆయన లేరన్న నిజాన్ని నమ్మలేకపోతున్నారు..గౌతమ్‌రెడ్డి హఠాన్మరణం పరిశ్రమల శాఖకు తీరని లోటని ఐటీ స్పెషల్ సెక్రటరీ వరవన్ అన్నారు. దుబాయ్ ఎక్స్‌పోలో గౌతమ్‌రెడ్డి ప్రజెంటేషన్ అక్కడి పారిశ్రామికవేత్తలను ఆకట్టుకుందని.. రూ.5 వేల కోట్ల ఒప్పందాలు చేసుకున్నామన్నారు. దుబాయ్ పారిశ్రామిక వేత్తలు సైతం ఆయన లేరన్న నిజాన్ని నమ్మలేకపోతున్నారని వరవన్ అన్నారు.నెల్లూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్ నుంచి గౌతమ్‌రెడ్డి నివాసానికి ఆయన భౌతికకాయం తరలించారు. ప్రజలు, అభిమానుల సందర్శనార్థం ఆయన భౌతికకాయాన్ని ఉంచారు. రేపు(బుధవారం) ఉదయం 11 గంటలకు ఉదయగిరిలోని మేకపాటి ఇంజనీరింగ్ కాలేజీ ఆవరణలో అధికారిక లాంఛనాలతో గౌతమ్‌రెడ్డి భౌతికకాయానికి అంత్యక్రియలు నిర్వహించనున్నారు.నెల్లూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్‌కు ప్రత్యేక హెలికాప్టర్..

నెల్లూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్‌కు ప్రత్యేక హెలికాప్టర్ చేరుకుంది. పరేడ్ గ్రౌండ్ నుంచి గౌతమ్‌రెడ్డి నివాసానికి ఆయన భౌతిక కాయాన్ని తరలించనున్నారు.

జీర్ణించుకోలేకపోతున్నాం: మంత్రి అనిల్

గౌతమ్‌రెడ్డి లేరన్న విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని ఏపీ ఇరిగేషన్ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. చాల విషయాల్లోనూ నన్ను వెన్నుతట్టి ప్రోత్సహించేవారన్నారు. పెద్దన్నను కోల్పోయినట్లు ఉందన్నారు. అధికారదర్పం ఉండేది కాదని.. అందరితోనూ స్నేహంగా ఉండేవారన్నారు.గౌతమ్‌రెడ్డి లాంటి మంచినేత మళ్లీ తిరిగిరారు.. శోకసంద్రంలో కార్యకర్తలు

గౌతమ్‌రెడ్డి మరణవార్త విని షాక్‌కు గురయ్యామని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్యకర్తల పట్ల ఆయన ఎంతో ఆప్యాయత, ప్రేమతో ఉండేవారన్నారు. గౌతమ్‌రెడ్డి లాంటి మంచి నేత మళ్లీ తిరిగిరారని కార్యకర్తలు శోకసంద్రంలో మునిగిపోయారు.కాసేపట్లో నెల్లూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్‌కు గౌతమ్‌రెడ్డి భౌతికకాయం చేరుకోనుంది. పరేడ్ గ్రౌండ్ నుంచి గౌతమ్‌రెడ్డి నివాసానికి ఆయన భౌతికకాయాన్ని తరలించనున్నారు. గౌతమ్‌రెడ్డి నివాసం వద్ద విషాద ఛాయలు అలుముకున్నాయి. గౌతమ్‌రెడ్డి నివాసానికి భారీగా కార్యకర్తలు, అభిమానులు చేరుకుంటున్నారు. ఆయన మరణంతో అభిమానులు కన్నీటిపర్యంతమవుతున్నారు.

బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుండి నెల్లూరుకు ప్రత్యేక హెలికాప్టర్‌లో గౌతమ్‌రెడ్డి భౌతికకాయాన్ని తరలిస్తున్నారు. మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి ఇంటి వద్దకు ప్రజలు,అభిమానులు భారీగా చేరుకుంటున్నారు. మరికాసేపట్లో పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌కి హెలికాప్టర్‌లో మంత్రి గౌతమ్‌రెడ్డి భౌతికకాయం చేరుకోనుంది. పోలీస్ పెరేడ్ గ్రౌండ్ వద్ద భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అక్కడ నుండి మంత్రి గౌతమ్‌రెడ్డి ఇంటికి ఆయన పార్థివదేహాన్ని అధికారులు తరలించనున్నారు.బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి నెల్లూరుకు గౌతమ్‌రెడ్డి భౌతికకాయంకాసేపట్లో బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక హెలికాప్టర్‌లో నెల్లూరుకు గౌతమ్‌రెడ్డి భౌతికకాయాన్ని తరలించనున్నారు. ఉదయం 11.25కి డైకాస్ రోడ్‌లోని క్యాంప్ కార్యాలయానికి గౌతమ్‌రెడ్డి భౌతిక కాయం చేరుకోనుంది. ఉదయం 11.30 నుంచి ప్రజలు, అభిమానుల సందర్శనార్థం గౌతమ్‌రెడ్డి భౌతికకాయాన్ని ఉంచనున్నారు. ఇప్పటికే అమెరికా నుంచి గౌతమ్‌రెడ్డి కుమారుడు కృష్ణార్జునరెడ్డి బయలుదేరారు. రాత్రి 11 గంటల ప్రాంతంలో కృష్ణార్జునరెడ్డి నెల్లూరు చేరుకునే అవకాశం ఉంది. రేపు ఉదయగిరిలో మేకపాటి ఇంజనీరింగ్ కాలేజ్ ఆవరణలో గౌతమ్‌రెడ్డి అంత్యక్రియలకు ఏర్పాటు చేశారు. అంత్యక్రియల ఏర్పాట్లను మంత్రి అనిల్‌కుమార్ పర్యవేక్షిస్తున్నారు.హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని నివాసం నుంచి బేగంపేట ఎయిర్‌పోర్ట్‌కి గౌతమ్‌రెడ్డి భౌతికకాయాన్ని తరలించారు. 10 గంటలకు అక్కడ నుంచి ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక హెలికాప్టర్‌లో నెల్లూరుకు భౌతికకాయం తరలించనున్నారు.సాక్షి, హైదరాబాద్: నేడు గౌతమ్‌రెడ్డి భౌతికకాయం నెల్లూరుకు



తరలించనున్నారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని నివాసం నుంచి కాసేపట్లో బేగంపేట ఎయిర్‌పోర్ట్‌కి గౌతమ్‌రెడ్డి భౌతికకాయం తరలించనున్నారు.

ఉదయం 10 గంటలకు అక్కడ నుంచి ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక హెలికాప్టర్‌లో ఆయన భౌతికకాయం తరలిస్తారు. ఉదయం 11 గంటలకు గౌతమ్‌రెడ్డి భౌతికకాయం నెల్లూరు చేరుకోనుంది.నేడు(మంగళవారం) నెల్లూరు అభిమానుల సందర్శనార్థం గౌతమ్‌రెడ్డి భౌతికకాయాన్ని ఉంచనున్నారు. ఈరోజు రాత్రి అమెరికా నుంచి గౌతమ్‌రెడ్డి కుమారుడు అర్జున్‌రెడ్డి రానున్నారు. రేపు(బుధవారం) ఉదయగిరిలోని మేకపాటి ఇంజనీరింగ్ కాలేజీ ఆవరణలో అంత్యక్రియలకు ఏర్పాట్లు చేశారు. ఉదయం 11 గంటలకు అధికారిక లాంఛనాలతో గౌతమ్‌రెడ్డి భౌతికకాయానికి అంత్యక్రియలు నిర్వహించనున్నారు. గౌతమ్‌రెడ్డి అంత్యక్రియలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హాజరుకానున్నారు.


## డబుల్ ఇంజెన్ ప్రభుత్వంతోనే మణిపూర్ అభివృద్ధి: మోదీ



ఇంఫాల్: మణిపూర్ రాష్ట్రాభివృద్ధికి బీజేపీ డబుల్ ఇంజన్ ప్రభుత్వం తప్పనిసరని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. రాబోయే 25 ఏళ్లలో మణిపూర్ అభివృద్ధికి బీజేపీ డబుల్ ఇంజన్ ప్రభుత్వం పునాదులు వేసిందని చెప్పారు. మణిపూర్‌లోని హైన్‌గాంగ్ నియోజకవర్గంలో మంగళవారం జరిగిన ఎన్నికల ర్యాలీని ఉద్దేశించి మోదీ ప్రసంగిస్తూ, రాష్ట్రంలో బీజేపీ మరోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయనుందని అన్నారు."గత ఐదేళ్లలో మణిపూర్ సర్వతోముఖాభివృద్ధికి బీజేపీ డబుల్ ఇంజన్ ప్రభుత్వం పనిచేసింది. బీజేపీ సుపరిపాలనను, సత్సంకల్పాన్ని మీరు చూశారు. మరో 25 ఏళ్ల భవిష్యత్తుకు బీజేపీ బాటలు వేసింది" అని మోదీ అన్నారు. కాంగ్రెస్ దశాబ్దాల పాలనలో అసమానత్వాన్నే రాష్ట్రం చవిచూసిందని విమర్శించారు. మణిపూర్ రాష్ట్రం ఏర్పడి 50 ఏళ్లు పూర్తయిందని, దశాబ్దాల కాంగ్రెస్ ఏలుబడిలో అసమానతలే చోటుచేసుకున్నాయని అన్నారు. బీజేపీ అసాధ్యాలను సుసాధ్యం చేసిందని, మణిపూర్‌లోని ఏ ప్రాంతంలోనూ ఇప్పుడు బంద్‌లు, దిగ్బంధాలు లేవని అన్నారు.ప్రభుత్వంలో చురుకైన భాగస్వామ్యం కోసం, ప్రభుత్వ నిర్ణయాలలో పాలుపంచుకునేందుకు యువత, ఫస్ట్ టైమ్ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రధాని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి ఎన్.బీరేన్ సింగ్ అందరినీ కలుపుకొని వెళ్తూ రాష్ట్రాన్ని మార్పు దిశగా పరుగులు తీయిస్తున్నారని ప్రశంసించారు. కోవిడ్ సమయంలోనూ మణిపూర్‌లో ప్రతి ఒక్కరికీ ఉచిత వ్యాక్సిన్ అందించామని చెప్పారు. 2017 కంటే ముందే ఇలాంటి మహమ్మారి వచ్చి ఉంటే పరిస్థితి ఎలా ఉండేదని ప్రశ్నించారు. మణిపూర్‌లోని ప్రతి పది మందిలో ఏడుగురు ఉచిత రేషన్ లబ్ధి పొందుతున్నారని చెప్పారు. మణిపూర్ మహిళలు విదేశీ శక్తులపై చారిత్రక పోరాటం సాగించారని ప్రశంసించారు. ఎన్డీయే ప్రభుత్వాలు మాత్రమే మహిళల సమస్యలను అర్థం చేసుకుని, వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచేందుకు పనిచేయగలవని అన్నారు. కాగా, మణిపూర్ అసెంబ్లీ ఎన్నికల తదుపరి దశ ఓటింగ్ మార్చి 5న జరుగనుంది. మార్చి 10న ఫలితాలు వెలువడతాయి.

## పోలవరం ప్రాజెక్టుపై కేంద్రం కీలక సమావేశం

పోలవరం ప్రాజెక్టుపై కేంద్ర ప్రభుత్వం కీలక సమావేశం నిర్వహిస్తోంది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఏపీ అధికారులతో సమావేశం అయ్యారు.ఏపీ అధికారులతో సీడబ్ల్యుసీ, జలశక్తి అధికారులు భేటీ అయ్యారు. ఏపీ నీటిపారుదల శాఖ కార్యదర్శి జవహర్ రెడ్డి, ఇంజనీర్ ఇన్ చీఫ్ నారాయణరెడ్డి, చీఫ్ ఇంజనీర్ సుధాకర్ బాబు, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం, పనుల పురోగతి, నిధులు, పోలవరం పునరావాసం, నష్టపరిహారం సహా ప్రాజెక్ట్



ఇతర అంశాలపై చర్చించే అవకాశం ఉంది.రేపు పోలవరం ప్రాజెక్టు అథారిటీ అధికారులతో సమావేశం నిర్వహించనున్నారు. పోలవరం ప్రాజెక్టు అథారిటీ అధికారులతో సీడబ్ల్యుసీ డామ్ డిజైనింగ్ కమిటీ అధికారులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. పోలవరం ప్రాజెక్టు డిజైన్లపై రేపు కీలక సమావేశం జరుగనుంది. చాలా ఏళ్లుగా పెండింగ్‌లోనే ఉన్న అత్యంత ప్రాధాన్యం కలిగిన డిజైన్లపై డ్యాం డిజైన్ రివ్యూ ప్యానెల్ (డీడీఆర్‌పీ) చైర్మన్ ఏబీ పాండ్యా అధ్యక్షతన సమావేశం జరుగనుంది.దిగువ కాఫర్ డ్యాం, ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యాం (ఈసీఆర్ఎఫ్) డిజైన్లపై చర్చ జరుగనుంది. డయాఫ్రం వాల్‌ను నిర్మించిన ఎంతో అనుభవం ఉన్న ఎల్ అండ్ టీ, జర్మనీకి చెందిన బావర్ కంపెనీలు. 2020లో గోదావరిలో 23లక్షల క్యూసెక్కుల వరద ఉధృతికి డయాఫ్రం వాల్ చుట్టూ ఏర్పడ్డ సుడుల కారణంగా భారీ గొయ్యి ఏర్పడింది. దానిని పూడ్చే ప్రక్రియపై పోలవరం ప్రాజెక్టు అథారిటీ ఆధ్వర్యంలో డీడీఆర్‌పీ భేటీ కానున్నారు. ఇందులో కీలక డిజైన్లపై నిర్ణయం తీసుకుంటే.. పనులు ముందుకు సాగుతాయని.. లేదంటే ఎక్కడివక్కడ నిలిచిపోతాయని నిపుణులు చెబుతున్నాయి.

## రాజకీయ పార్టీని ఓ కాంట్రాక్టర్ నడపలేరు

### ప్రశాంత్ కిషోర్‌పై టీఎంసీ ఎంపీ సెటైరు

కోల్‌కతా : ఎన్నికల వ్యూహకర్త, ఐప్యాక్ అధిపతి ప్రశాంత్ కిషోర్‌పై టీఎంసీ ఎంపీ కళ్యాణ్ బెనర్జీ తీవ్ర విమర్శలు గుప్పించారు. రాజకీయ పార్టీని రాజకీయ పార్టీలాగే నడపాలని, రాజకీయ పార్టీని ఓ కాంట్రాక్టర్ నడపలేడని ఎద్దేవా చేశారు. తాను ఎంపీగా ఉన్న ప్రాంతంలో మున్సిపల్ కార్పొరేషన్ అడ్మినిస్ట్రేషన్ బోర్డుకు నియామకాలపై తనను ఎన్నడూ సంప్రదించలేదని, బోర్డ్ ఆఫ్ అడ్మినిస్ట్రేటర్స్‌కు ఐప్యాక్ పలువురిని నియమించిందని గుర్తుచేశారు.ప్రజలకు ఇదంతా ఇప్పుడు తాను వివరించాల్సి వస్తోందని అన్నారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో టీఎంసీ విజయంలో ప్రశాంత్ కిషోర్ రాజకీయ వ్యూహకర్తగా కీలకంగా వ్యవహరించారు. ప్రజల ముంగిటే ప్రభుత్వం, బెంగాల్ తన కూతురినే కోరుకుంటోందనే ఆకర్షణీయ నినాదాలతో ప్రశాంత్ కిషోర్ ఎత్తుగడలు టీఎంసీకి ప్రజల నుంచి మెరుగైన ఆదరణ లభించేలా దోహదపడ్డాయని రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు.టీఎంసీని సరికొత్తగా ప్రజల ముందుకు చేర్చడంలో ప్రశాంత్ కిషోర్ సూచనలతో రూపొందిన కార్యక్రమాలు తృణమూల్‌ను తిరిగి బెంగాలీలకు చేరువ చేసిందని చెబుతున్నారు. ఇక ప్రశాంత్ కిషోర్‌పై తాజాగా టీఎంసీ ఎంపీ చేసిన వ్యాఖ్యలు పార్టీలో కలకలం రేపుతున్నాయి.



## 25 నుంచి బడ్జెట్ సమావేశాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 22 (న్యూస్ పల్స్) తెలంగాణ వార్షిక బడ్జెట్ సమావేశాలకు ముహూర్తం ఖరారు కానుంది. ఈ నెల 25 లేదా 28వ తేదీ నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. సుమారు రెండు వారాల పాటు సమావేశాలను నిర్వహించాలని భావిస్తోంది. ఈ నెల 25 నుంచి శాసనసభ సమావేశాలు ప్రారంభమయ్యే పక్షంలో తొలి రోజు గవర్నర్ ప్రసంగం, 26న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరిగే అవకాశముంది. లేదంటే, ఈ నెల 28న బడ్జెట్‌ను ప్రవేశ పెట్టి శివరాత్రి పండుగ నేపథ్యంలో రెండ్రోజుల విరామం తర్వాత మార్చి 3 నుంచి అసెంబ్లీ సమావేశాలు యథావిధిగా కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. కాగా, ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే, ఏర్పాట్లు పూర్తి చేసేందుకు అసెంబ్లీ కార్యాలయం సిద్ధమవుతోంది.వార్షిక బడ్జెట్(2022 23)తో పాటు పద్దులకు సంబంధించి చర్చ వచ్చే నెల 16వ తేదీ వరకు కొనసాగే



సూచనలున్నాయి. సమావేశాల ప్రారంభానికి ముందు ఈ నెల 24 లేదా 25 తేదీల్లో రాష్ట్ర కేబినెట్ సమావేశం జరగనుంది. ఇదిలావుంటే, ఇప్పటివరకు ఖాళీగా ఉన్న శాసనమండలి ఛైర్మన్, డిప్యూటీ ఛైర్మన్ పదవులను కూడా భర్తీ చేసేందుకు సీఎం కేసీఆర్ కసరత్తు మొదలు పెట్టారు. శాసన మండలి చైర్మన్‌గా పనిచేసిన గుత్తా సుఖేందర్‌రెడ్డి పదవీ కాలపరిమితి గతేడాది జూన్‌లో ముగియడంతో భూపాల్‌రెడ్డి ప్రొటెమ్ చైర్మన్‌గా శాసన మండలి సమావేశాలను నిర్వహించారు. ఈ ఏడాది జనవరిలో భూపాల్‌రెడ్డి ఎమ్మెల్సీ పదవీకాలం కూడా ముగియడంతో ఆయన స్థానంలో ఎంఐఎం పార్టీకి చెందిన అమీనుల్ జాఫ్రీ ప్రస్తుతం ప్రొటెమ్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. త్వరలో ప్రారంభమయ్యే బడ్జెట్ సమావేశాల ఆరంభంలో మండలి కొత్త చైర్మన్ ఎన్నిక కోసం షెడ్యూలు విడుదలయ్యే అవకాశముంది.

## బంగారు గనిలో పేలుళ్లు..

### 59 మంది దుర్మరణం



న్యూఢిల్లీ: పశ్చిమ ఆఫ్రికా దేశమైన బుర్కినా ఫాసోలో విషాదం చోటుచేసుకుంది. బుర్కినా ఫాసోలోని గామ్‌బ్లోరాలో ఉన్న బంగారు గని సమీపంలో పేలుళ్లు సంభవించాయి. దీంతో 59 మంది దుర్మరణం చెందారు. ప్రమాదంలో మరో వంద మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారని అధికారులు తెలిపారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని వెల్లడించారు. కాగా, బంగారాన్ని శుద్ధిచేసే రసాయనాల వల్లే పెలుడు సంభవించిందని స్థానిక మీడియా వెల్లడించింది.ఆఫ్రికాలో బంగారాన్ని అత్యధికంగా ఉత్పత్తి దేశాల్లో బుర్కినా ఫాసో ఒకటి. ప్రపంచంలో ఐదో అతిపెద్ద దేశంగా ఉన్నది. దేశంలోని బంగారు గనుల్లో సుమారు 10.5 లక్షల మంది పనిచేస్తున్నారు. కాగా, గామ్‌బ్లోరాలో దాదాపు 8 వందల ఎకరాల్లో చిన్నచిన్న బంగారు గనులు ఉన్నాయి. ఇక్కడి నుంచి టోగో, బెనైన్, నైగర్, ఘనా దేశాలకు బంగారాన్ని అక్రమంగా తరలిస్తుంటారు.

# సంపాదకీయం

బుధవారం 23 ఫిబ్రవరి 2022

## కరోనా ఎండమిక్ అయిపోయినట్టేనా

చాలా దేశాల్లో కొవిడ్ భయం క్రమంగా తగ్గుతోంది. దీంతో ఆంక్షలు సడలిస్తున్నాయి ఆయా దేశాలు. అయితే, దీనిపై ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఇప్పుడప్పుడే మహమ్మారి పీడ వదలేదంటోంది. మరి కొద్దిరోజులు అప్రమత్తత అవసరమంటోంది. కరోనా వైరస్ వెలుగులోకి వచ్చి రెండేళ్లు దాటిపోయింది. అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశాల్లో విజృంభించింది. కోట్లాది మంది విలవిలలాడగా, లక్షలాది మందిని పొట్టనబెట్టుకుంది మహమ్మారి. ఆ తర్వాత, అనేక వేరియంట్లు, వేవ్‌లతో అల్లకల్లోలం సృష్టించింది వైరస్. అయితే, ఈ విపత్కర పరిస్థితులు చాలా వరకు నెమ్మదించాయి. దీంతో ప్రపంచ దేశాలు తిరిగి సాధారణ పరిస్థితులకు మళ్లుతున్నాయి. ఆంక్షలను ఎత్తివేసే దిశగా అడుగులు వేస్తున్నాయి.కొవిడ్ పేరిట విధించిన అన్ని రకాల ఆంక్షలను ఎత్తివేయాలన్నది ఆలోచిస్తోంది బ్రిటన్ సర్కారు. కరోనా కారణంగా చాలా మంది తమ ప్రయాణాలను తాత్కాలికంగా వాయిదా వేసుకున్నారు. కానీ.. మార్చి 1 నుంచి అంతర్జాతీయ విమాన సర్వీసులను ప్రారంభించేందుకు ఈ వారంలో కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సాధారణ అంతర్జాతీయ విమానాలపై నిషేధాన్ని ఎత్తివేయడానికి హోం వ్యవహారాలు, ఆరోగ్య కుటుంబ సంక్షేమం, పౌర విమానయాన మంత్రిత్వ శాఖలు అలాగే డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్‌ల అధికారులతో కూడిన అంతర్-మంత్రిత్వ కమిటీ ఈ వారం సమావేశం కానుంది.ఈ సమావేశం కొవిడ్-19 పరిస్థితిని సదరు కమిటీ పరిగణనలోకి తీసుకుంటుంది. షెడ్యూల్ చేసిన అంతర్జాతీయ వాణిజ్య విమానాలను మార్చి 1 నుంచి తిరిగి ప్రారంభించేందుకు ఉన్న అవాకాశాలను పరిశీలిస్తుంది. నిషేధాన్ని ఎత్తివేయాలని డీజీసీఏ, పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఇప్పటికే ప్రతిపాదించింది. దీనిపై ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ నుంచి తుది ఆమోదం రావలసి ఉంది.కరోనాతో కలసి జీవించే విధానాన్ని రూపొందించింది. దీన్ని పార్లమెంటు ముందు ఉంచనున్నారు బ్రిటన్ ప్రధాని బోరిస్ జాన్సన్. కరోనా మహమ్మారి గుప్పిట నుంచి బయటపడి ఆర్థికంగా పుంజుకోవాలన్న ప్రణాళికతో పనిచేస్తోంది బోరిస్ జాన్సన్ సర్కారు. అటు ఆస్ట్రేలియా అంతర్జాతీయ ప్రయాణికులకు ద్వారాలు తెరిచింది. అమెరికాలో కొత్త కేసుల నమోదు, ఆసుపత్రుల్లో చేరే వారి సంఖ్య గణనీయంగా తగ్గుముఖం పట్టింది. కరోనా టీకాలు తీసుకోకపోయినా పర్యాటకులకు ఆహ్వానం పలికింది ఇజ్రాయెల్. ఏప్రిల్ నుంచి భారత్ కూడా పూర్తి స్థాయి అంతర్జాతీయ విమాన సర్వీసులను అనుమతించనుంది. మన దేశంలోనూ రోజువారీ కరోనా కేసులు 16 వేలకు పడిపోవడంతో, కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. అయితే, దేశాల నిర్ణయంపై ఆందోళన వ్యక్తం చేసింది ప్రపంచ ఆరోగ్య సంస్థ. ప్రస్తుత పరిస్థితులు మరింత వ్యాప్తి చెందే, ప్రమాదకరమైన కరోనా వేరియంట్లకు వీలు కల్పిస్తాయని హెచ్చరించారు డబ్ల్యూహెచ్‌ఓ చీఫ్ టెడ్రోస్. ఆంక్షలను సడలించొద్దని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచిస్తోంది. అయితే, కేసులు తగ్గడం, టీకాలు వేసుకోవడంతో ధైర్యం చేస్తున్నారు దేశాలు.పొంచి ఉన్న మరో ముప్పుహమ్మయ్యా.. కరోనా ఖతం అయినట్టే అనిపిస్తోంది. కొవిడ్ భయం పోయింది. జోరుగా వ్యాక్సినేషన్ జరుగుతుండటం.. వైరస్ తీవ్రత తగ్గుముఖం పట్టడంతో.. కరోనా అంటే లైట్ తీసుకుంటున్నారు అంతా. ఇక ఆ మహమ్మారి ముగిసినట్టేనని రిలాక్స్ అవుతున్నారు. జనమంతా మామూలుగా గడిపేస్తున్నారు. కావొచ్చు.. కొవిడ్ భయం తగ్గింది కావచ్చు.. కానీ.. అప్పుడే సంబరపడాల్సింది లేదంటున్నారు. వైరస్ మరింత రూపాంతరం చెంది.. కొత్త వేరియంట్‌తో ఇంకో వేవ్ విరుచుకుపడొచ్చని అంటున్నారు. అయితే, ఉన్న కరోనా వైరస్ సరిపోదన్నట్టు.. త్వరలోనే మరో వైరస్ సైతం వెలుగుచూసే అవకాశం లేకపోలేదని చెబుతున్నారు. అది కరోనా కంటే మరింత డేంజరస్‌గా ఉండే ప్రమాదం పొంచి ఉందని హెచ్చరిస్తున్నారు. ఈ వార్నింగ్ ఇస్తున్నది మరెవరో కాదు.. ఇటీవల వైరస్‌లు, వ్యాక్సిన్ల విషయంలో ముందున్న బిల్ గేట్స్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తోంది. భవిష్యత్తులో మరో మహమ్మారి ప్రపంచంపై విరుచుకుపడే అవకాశముందని మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ హెచ్చరించారు. అయితే కొత్త మహమ్మారి కరోనా వైరస్ కుటుంబం నుంచి కాకుండా వేరే వ్యాధికారక వైరస్‌ల నుంచి వచ్చే అవకాశముందని తెలిపారు. ఇటీవల ఓ అంతర్జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో గేట్స్ ఈ వ్యాఖ్యలు చేశారు. రెండేళ్లుగా కరోనా మహమ్మారి ప్రపంచ జనాభాపై తీవ్ర ప్రభావం చూపించింది. అయితే ఇటీవల వ్యాక్సిన్లు విస్తృతంగా అందుబాటులోకి రావడంతో కొవిడ్ ఉద్ధృతి తగ్గుముఖం పట్టింది. ఇప్పటికే చాలా మందిలో ఇమ్యూనిటీ స్థాయిలు పెరగడంతో ఒమిక్రాన్ వేరియంట్‌ను తట్టుకోగలిగాం. అయితే కొవిడ్ తగ్గుతున్నప్పటికీ.. ప్రపంచంపై మరో మహమ్మారి విరుచుకుపడే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఇది బహుశా.. కరోనా కుటుంబం నుంచి గాక, వేరే వైరస్ నుంచి కావొచ్చు. వృద్ధులు, ఒబెసిటీ, డయాబెటిస్ వ్యాధిగ్రస్తులపై ఈ మహమ్మారి ప్రభావం ఎక్కువగా ఉండొచ్చు" అని బిల్ గేట్స్ హెచ్చరించారు. వ్యాక్సిన్లతో పాటు కరోనా వైరస్ వల్ల అభివృద్ధి చెందిన యాంటీబాడీల కారణంగా రాబోయే మహమ్మారి నుంచి కూడా బయటపడగలమని గేట్స్ ఆశాభావం వ్యక్తం చేశారు. అందుబాటులోకి వస్తోన్న అధునాతన సాంకేతికత.. ఈ మహమ్మారులపై పోరాటంలో దోహదపడుతుందని బిల్ గేట్స్ అన్నారు

## మళ్లీ పెరుగుతున్న వంట నూనెల ధరలు



ముంబై, ఫిబ్రవరి 22, : రష్యా-ఉక్రెయిన్ మధ్య పరిస్థితులు రోజురోజుకూ ఉద్రిక్తంగా మారుతున్నాయి. ఈ రెండు దేశాల మధ్య యుద్ధం అనివార్యమైతే, అనేక దేశాలపై ఎఫెక్ట్ పడనుందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఉక్రెయిన్-రష్యాయుద్ధంతో మనం ఇంట్లో వాడే వంటనూనే రేట్లు పెరగనున్నాయి. మన దేశంలో సన్‌ఫ్లవర్ ఆయిల్ ఉత్పత్తి చాలా తక్కువ. భారతదేశంలో ఉత్పత్తయిన ఆయిల్ కేవలం 10 శాతం జనాభాకి మాత్రమే సరిపోతుంది. అందుకే ఎక్కువగా ఉక్రెయిన్, రష్యా, అర్జెంటీనా నుంచి మనం వంట నూనెలను దిగుమతి చేసుకుంటుంటాం. 2021లో మన దేశం దాదాపు 74శాతం సన్‌ఫ్లవర్‌ఆయిల్‌ను ఉక్రెయిన్ నుంచే దిగుమతి చేసుకుంది. అంతేకాకుండా సన్‌ఫ్లవర్ ఆయిల్‌ను దిగుమతి చేసుకోవడంలో మొదటి స్థానంలో ఉంది భారత్. మన దగ్గర పామ్ ఆయిల్ తరువాత ఎక్కువగా వాడేది సన్ ఫ్లవర్ ఆయిల్ కావడం గమనార్హం. అందుకే చాలా వరకు వేరే దేశాల నుంచి దిగుమతి చేసుకుంటాం. అయితే.. రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం జరిగితే, ఒక్క భారతదేశం మాత్రమే కాదు, చాలా దేశాలపై ప్రభావం పడే ఛాన్స్ ఉంది. అందుకే వీలైనంత వరకు యుద్ధం జరగకుండా ఉండేలా ప్రయత్నాలు చేస్తున్నాయి పలు దేశాలు.ఈ క్రమంలో ఆయిల్ ధరలు ఇప్పటికే పరిగాయి. ప్రపంచ మార్కెట్ల నుంచి సరఫరా కొరత నేపథ్యంలో ప్రముఖ ఎడిబుల్ ఆయిల్ బ్రాండ్‌ల ధరలు 15 లీటర్ల క్యాన్‌కు కనీసం రూ.100, రూ.150 వరకు పెరిగిందని పూణే గుల్టెక్డి మార్కెట్ యార్డ్‌లోని వ్యాపారులు తెలిపారు. అయితే.. భారతదేశం 2020-21లో దాదాపు 63% అంతర్గత రవాణాతో? వంట నూనె దిగుమతిపై ఎక్కువగా ఆధారపడుతుంది. అంతర్జాతీయ సరఫరాదారుల నుంచి నూనె సరఫరా కొరత కారణంగా ధరలపై ప్రభావం చూపిందని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు.

## ఆశల పల్లకీలో ఆలీ

విజయవాడ, ఫిబ్రవరి 22, (న్యూస్ పల్స్) ఆ మధ్య సినీరంగ సమస్యలపై చిరంజీవి బృందంతో చర్చలు జరిగిన సమయంలో తళుక్కుమన్నారు నటుడు అలీ. అప్పుడే అలీ భుజంతట్టిన సీఎం జగన్ వచ్చేవారం కలుద్దాం అన్నారు. ముఖ్యమంత్రి అలా అన్నారో లేదో సోషల్ మీడియాలో ఓ రేంజ్‌లో ప్రచారం ఊపందుకుంది. అలీకి రాజ్యసభ ఖాయం అని అంతా అనేసుకున్నారు కూడా. వైసీపీకి ముందు నుంచి అలీ మద్దతుదారుగా ఉన్నారు. గతఎన్నికల్లో పార్టీకోసం ప్రచారం కూడా చేశారు. అంతకుమించి సామాజికవర్గాల సమీకరణాలో ఫిట్ అయ్యారు అలీ. రాజ్యసభకు వైసీపీలో ముస్లింల నుంచి ఎవరూ లేరు. పైగా పదవుల పంపకాల్లో 50 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు కేటాయించిన సంగతి తెలిసిందే. ఆ ఈక్వేషన్లకు అనుగుణంగానే ఇప్పటి వరకు పదవుల పంపకం జరిగింది. అందుకే అలీ పేరు విస్తృత చర్చకు కారణమైంది.సినీగ్లామర్ కూడా అలీకి ఉన్న అదనపు అర్హత. వీటన్నింటిని బేరీజు వేసుకుని అలీకి రాజ్యసభ సీటు రిజర్వ్ అయ్యిందనే చర్చ సాగింది. వాస్తవంగా కూడా రాజ్యసభకు అవకాశం ఎవరికి ఇవ్వాలన్న చర్చ వచ్చినప్పుడు అలీ పేరు పార్టీ పరిశీలనలోకి వెళ్లిందట. అనేక కూడికలు, తీసివేతల తర్వాత పెద్దలసభ ప్రతిపాదన నుంచి అలీ పేరు పక్కకు జరిగిందని సమాచారం.రాజ్యసభ సభ్యత్వం బదులు వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ పదవిని సినీ నటుడు అలీకి ఇవ్వాలనే ఆలోచనలో వైసీపీ ఉన్నట్టు సమాచారం. వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ గిరి కూడా రాష్ట్రస్థాయి పోస్ట్ అని.. ముస్లింలకు సంబంధించి కీలకమైన బాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుందని పార్టీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. వక్ఫ్ బోర్డు ఆస్తుల



సంరక్షణతోపాటు వివాదాలకు అవకాశం లేకుండా బాధ్యతలు నిర్వర్తించే వారు అవసరమనే ఆలోచనలో వైసీపీ ఉందట. ఆ కోవలో నాన్ కాంట్రవర్సీ ఇమేజ్ ఉన్న అలీ సరైన ఛాయిస్ అవుతారని అభిప్రాయపడుతున్నట్టు సమాచారం.త్వరలోనే అలీకి కీలక బాధ్యతలు కట్టబెడతారని వైసీపీ వర్గాలు కూడా గట్టిగానే చెబుతున్నాయి. గత ఎన్నికల్లోనే ఆయన పోటీ దక్కలేదు. వచ్చే ఎన్నికల్లోనైనా బ్యాలెట్ వార్‌లోకి దిగాలని ఆయన ఉవ్విళ్లూరుతున్నారు. అందుకే ప్రస్తుతం ఏ పదవి ఇచ్చినా.. లక్ష్యం దిశగా అలీ అడుగులు వేయడానికి అది ఉపయోగపడుతుందని అనుకుంటున్నారట. మరి.. అధికారపార్టీలో అలీ లక్ ఎలా ఉందో చూడాలి.

## రెండు గ్రామాలు మధ్య ఇసుక తుఫాను

విజయనగరం, ఫిబ్రవరి 22 రెండు గ్రామాల మధ్య మొదలైన ఇసుక వివాదం చినికి చినికి గాలివానలా మారింది. ఎంతలా అంటే.. బడికి వెళ్లే పిల్లలను సైతం రోడ్డుపైనే నిలబెట్టేసిన పరిస్థితి ఏర్పడింది. ఈ ఘటన విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలంలో చోటుచేసుకుంది. ఇరు గ్రామాల ప్రజలు మీరా, మేమా అంటూ పోలీసుల ముందే ఘర్షణకు దిగుతున్నారు. మీ గ్రామం నుంచి వచ్చే నాటు బండ్లను మేం అపుతామంటే.. మీ ఊరు నుంచి వచ్చే వెహికిల్స్ మేం ఆపేస్తామంటూ పంతాలకు వెళ్తుండటంతో ఈ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గందిగెడ్డ ప్రాంతంలో ఏర్పడిన ఈ వివాదం శాంతిభద్రతల సమస్యగా మారడంతో పోలీసులు తలపట్టుకుంటున్నారు. ఆ వివరాలేంటో ఇప్పుడు చూద్దాం.. లంకలపల్లి పాలెం సమీపంలో ఉన్న కందిగెడ్డ వద్ద ఇళ్ల నిర్మాణానికి గోవిందపురం గ్రామస్తులు నాటుబండ్ల సహాయంతో ఇసుక తెచ్చుకుంటున్నారు. ఇది కొన్నాళ్లుగా సాగుతోంది. సడెన్‌గా ఒకరోజు.. తమ గ్రామం మీదుగా ఇసుక తీసుకెళ్ళటానికి వీల్లేదంటూ గోవిందపురం గ్రామస్తులను లంకలపల్లిపాలెం గ్రామస్తులు అడ్డుకున్నారు. దీంతో గోవిందపురం గ్రామస్తుల ఇసుక రవాణాకు ఇబ్బందిగా మారింది.దీంతో లంకలపల్లి పాలెం వాసులపై ప్రతీకార చర్యలకు దిగారు గోవింపురం వాసులు. మా ఊరి మీదుగా వెళ్లే మీ వెహికల్స్‌ను నిలిపేస్తామని హెచ్చరించారు. తాగునీటి సరఫరాను అడ్డుకున్నారు. దీంతో జిల్లా జాయింట్ కలెక్టర్ రంగంలోకి దిగాల్సి వచ్చింది. రెండు గ్రామాల మధ్య సయోధ్య కుదిర్చి ఇసుక తరలింపు కోసం ఒప్పందం కుదిర్చారు. ఈ క్రమంలో కొద్దిరోజులకే మళ్లీ ఘర్షణ వాతావరణం నెలకొంది. లంకలపల్లి వాసులు మాట తప్పారంటూ.. ఈసారి గోవిందపురం గ్రామస్తులు తమ ఊరి నుంచి వెళ్తున్న స్కూల్ బస్సును, వాహనాలను నిలిపివేశారు. అసలు రాకపోకలు పూర్తిగా నిలిపివేశారు. దీంతో వివాదం ఉద్రిక్తతలకు దారి తీసింది. ఇరు గ్రామాల ప్రజలు ఘటనా స్థలానికి చేరుకొని మాటల యుద్ధానికి దిగారు. విషయం తెలుసుకున్న పోలీసులు, రెవెన్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు.

## దుబాయ్ ఎక్స్ పోలోనే డేంజర్ బెల్స్

నెల్లూరు, ఫిబ్రవరి 22, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి యంగ్ డైనమిక్ లీడర్ మేకపాటి గౌతమ్ రెడ్డి హఠాన్మరణం తెలుగు రాష్ట్రాల్లో విషాదం నింపింది. దుబాయ్(ఆబీఎజీతి) పర్యటనలో ఉండగానే మేకపాటి గౌతమ్‌రెడ్డికి.. గుండె వార్నింగ్ ఇచ్చిందా? ఒక వీడియో ఇప్పుడు అలాంటి అనుమానాలనే రేకెత్తిస్తోంది. దుబాయ్ ఎక్స్‌పో(ఆబీఎజీతి ఇలీజూనీ)లో ఉన్న మేకపాటి చాలా యాక్టివ్‌గా కనిపించారు. కానీ ఓ సందర్భంలో చాతీని పట్టుకుంటూ కనిపించారు. వాస్తవానికి ఇందులో ఏముందీ అనుకోవచ్చు. కానీ ఒకటికి రెండుసార్లు ఆయన ఇదే ఇబ్బందిపడినట్లు కనిపించింది. అప్పటివరకూ యాక్టివ్‌గా దూసుకుపోయిన ఆయన ఆ తర్వాత మాత్రం కాస్త నెమ్మదించారు. అటూ ఇటూ చూస్తూ కాస్త ఇబ్బందిగానే కనిపించారు. కుడిచెయ్యిని చాతీపై పెట్టి ఒకటికి రెండుసార్లు సవరతీసుకున్నారు.ఈ నెల 11న మంత్రి గౌతమ్ రెడ్డి దుబాయ్ వెళ్లారు. వారం రోజుల పాటూ దుబాయ్‌లో పర్యటించారు.. అక్కడ ఎక్స్‌పోలో పాల్గొన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక రంగానికి పెద్ద పీట వేస్తున్నామని, మౌలిక వసతుల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం ముందంజలో ఉందని.. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరిస్తూ.. దుబాయ్ ఎక్స్‌పోలో 12 థీమ్‌లతో ఏర్పాటు చేసిన ఏపీ పెవిలియన్ ప్రారంభించారు. దుబాయ్ ఎక్స్ పోలో వివిధ రంగాలకు చెందిన పరిశ్రమల ప్రతినిధులతో వరుసగా సమావేశం అయ్యారు. టెక్ మార్క్ కంపెనీ, అలానా గ్రూప్ , ఐబీపీసీ, ఎన్ వెంట్, కూ,రెగల్ ట్రేడర్స్,నికయ్ గ్రూప్,ఈఎస్పీఏ కంపెనీల ఛైర్మన్, ఎండీలు, ప్రతినిధులతో పెట్టుబడులకు సంబంధించి చర్చించారు. అలాగే దుబాయ్ పర్యటనలో మూడు ఎంవోయూలను కుదుర్చుకున్నారు. లండన్ కు చెందిన కాజస్ ఈ మొబిలిటీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థతో రూ.3వేల కోట్ల విలువైన ఒప్పందం, రీటైల్ వ్యాపారంలో గ్రాంట్ హైపర్ మార్కెట్ బ్రాండ్ నేమ్ తో 25 సంవత్సరాలుగా సత్తా చాటుతున్న రీజెన్సీ గ్రూప్ తో జీ2బీ(గవర్నమెంట్ టు బిజినెస్) ఒప్పందం, రూ.150 కోట్ల విలువైన 25 రీటైల్ ఔట్ లెట్ల ఏర్పాటుకు రీజెన్సీ గ్రూప్ ఎంవోయూ కుదుర్చుకుంది. అబుదాబీకి చెందిన తబ్రీవ్ ఏసియా పరిశ్రమతో మరో కీలక ఒప్పందం చేసుకున్నారు. తిరిగి 20వ తెల్లవారుఝామున హైదరాబాద్ తిరిగొచ్చారు. సాధారణంగా ఆయనకు ఉదయాన్నే జిమ్‌కి వెళ్లే అలవాటు. కానీ జర్నీ చేసి లేట్ నైట్ రావడంతో 20వ తేదీ జిమ్‌కు వెళ్లలేదు. కానీ ఆ రోజు సాయంత్రం గచ్చిబౌలిలోని ఓ నిశ్చితార్థకార్యక్రానికి హాజరయ్యారు. మర్నాడు? అంటే నిన్న 21న తేదీ తెల్లవారుఝామున గుండెపోటుతో చనిపోయారు.

## రోజుకు మరో 20 వేల టిక్కెట్లు

తిరుమల, ఫిబ్రవరి 22 శ్రీవారి భక్తులకు శుభవార్త చెప్పింది తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ).. కరోనా మహమ్మారి విజృంభణ కారణంగా పెద్ద సంఖ్యలో శ్రీవారిని భక్తులు దర్శించుకునే వీలు లేకుండా అయిపోయింది? ఇక, ఆన్‌లైన్‌లో పెట్టే దర్శనం టికెట్లు కూడా నిమిషాల వ్యవధిలోనే అయిపోవడంతో.. సాధారణ భక్తులు, ఆన్‌లైన్ సేవలకు దూరంగా ఉండేవారికి ఇబ్బందిగా మారింది.. అయితే, కోవిడ్ తగ్గుముఖం పడుతున్న నేపథ్యంలో దర్శన టికెట్ల పెంపునకు టీటీడీ నిర్ణయం తీసుకుంది..అందులో భాగంగా ఇవాళ నుంచి ఆఫ్ లైన్ లో సర్వదర్శనం భక్తులుకు 20 వేల టోకెన్లు జారీ చేసింది టీటీడీ.. ఇక, ఈ నెల 24వ తేదీ నుంచి 300 రూపాయల ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్ల కోటాను 25 వేలకు పెంచుతున్నట్టు ప్రకటించారు టీటీడీ అధికారులు.. మరోవైపు, రేపు ఉదయం 9 గంటలకు ఫిబ్రవరి 24 నుంచి మార్చి 31వ తేదీకి సంబంధించిన టోకెన్లు ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నట్టు టీటీడీ వెల్లడించింది.. కాగా, కరోనా కేసులు క్రమంగా తగ్గుముఖం పడుతుండడంతో.. శ్రీవారిని దర్శించుకునే భక్తుల సంఖ్య పెరుగుతున్న దృష్ట్యా టీటీడీ ఈ కీలక నిర్ణయం తీసుకుంది.

## శ్రీశైలంలో శాస్త్రోక్తగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

**యాగశాల ప్రవేశంతో మొదలైన ఉత్సవాలు**

**భారీగా ఏర్పాట్లు చేసిన ఆలయ అధికారులు**

కర్నూలు,ఫిబ్రవరి22 : శ్రీశైలం మహాక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. యాగశాల ప్రవేశం చేసి ఉత్సవాలను ప్రారంభించామని ఈఓ లవన్న తెలిపారు. శ్రీశైలం పురవీధులలో 11 రోజుల పాటు స్వామిఅమ్మవార్ల గ్రామోత్సవం వైభవంగా నిర్వహిస్తామన్నారు. శ్రీశైలం ఆలయంలో ఈరోజు నుంచి మార్చి 4 వరకు స్వామిఅమ్మవార్ల గర్భాలయ స్పర్శ దర్శనం తాత్కాలికంగా నిలుపుదల చేసినట్లు చెప్పారు. శివస్వాములకు ప్రత్యేక క్యూలైన్లు అదనంగా ఏర్పాటు చేశామని ఈవో తెలిపారు. శ్రీశైలం మల్లన్న దర్శనానికి వచ్చే భక్తులకోసం ఆన్‌లైన్‌లో దర్శనం టికెట్లు అందుబాటులో ఉంచామన్నారు. ఆన్‌లైన్ టికెట్లు బుకింగ్ తెలియని వారి కోసం శ్రీశైలంలో కొన్ని కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు శ్రీశైలం వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఈవో లవన్న పేర్కొన్నారు. సాయంకాలం సకల దేవతలను, గంధర్వ గణాలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ ప్రధాన ధ్వజస్తంభం మీద పతాకాన్ని ఆవిష్కరిస్తారు. ఉదయం 8 గంటలకు స్వామివారి యాగశాల ప్రవేశంతో ఉత్సవాలు మొదలయ్యాయి. బ్రహ్మదేవుడి క్షేత్రపాలకుడైన వీరభద్రస్వామి పర్యవే క్షణలో, శివపరివార దేవతలలో ఒకరైన చండీశ్వరుని నాయకత్వంలో ఈ ఉత్సవాలు జరుగుతాయని ప్రతీతి. బ్రహ్మోత్సవాల రెండో రోజు నుంచి వాహనసేవలు మొదలౌతాయి. బుధవారం భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లకు భృంగివాహన సేవ నిర్వహిస్తారు. కొవిడ్ నిబంధనలను పాటిస్తూ గ్రామోత్సవం జరుపుతారు. శ్రీశైలంలో ఏటా రెండు సార్లు బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. మకరసంక్రమణ పుణ్యకాలంలో సంక్రాంతి బ్రహ్మోత్సవాలు, మాఘమాసంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. సంక్రాంతి బ్రహ్మోత్సవాలను ఏడు రోజులు, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు పదకొండు రోజులు జరపడం సాంప్రదాయం. భక్తులకు అవసరమైన ఏర్పాట్లు అధికారులు కల్పించారు. అన్ని విభాగాల యంత్రాంగాన్ని దేవస్థానం ఈవో లవన్న ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు. కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచి బ్రహ్మోత్సవాలను పర్యవేక్షించేందుకు 36 డ్రోన్ కెమెరాలు, 12పీటీజెడ్ కెమెరాలు, 269 బుల్లెట్ కెమెరాలు, 2ఫుట్‌బాల్ కేంద్రాలు, మూడు వెహికల్ నెంబర్ ప్లేట్ డిటెక్టివ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇదిలావుంటే శ్రీశైలం బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని కలెక్టర్ పి.కోటేశ్వరరావు ఆదేశించారు. కాలినడక వెళ్లే భక్తుల మార్గాలను తాను పర్యవేక్షిస్తానన్నారు. శ్రీశైలంలో 30 పడకల ఆసుపత్రిలో అవసరమైన మందులు సిద్ధం చేసుకోవాలన్నారు. హోటళ్లలో అధిక ధరలకు విక్రయించకుండా పట్టిక పెట్టించా లన్నారు.

## పోలీస్ స్టేషన్‌పై ఎంపి దాడిలో ట్విస్ట్

**కొత్త వీడియో పోస్టతో ఇప్పుడు సర్వత్రా చర్చ**

విజయవాడ,ఫిబ్రవరి22 ): కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లో ఎంపీ నందిగాం సురేష్‌తోపాటు ఆయన అనుచరుల దాడి ఘటన కొత్త మలుపు తీసుకుంది. కృష్ణ లంక ఎస్ఐ దురుసుగా ప్రవర్తించారంటూ చేయి చేసుకున్న వీడియో క్లిప్పింగ్స్ తాజాగా ఎంపీ అనుచరులు సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో దుమారం రేగింది. పోలీస్ స్టేషన్‌లో నందిగాం సురేష్‌తో పాటు ఆయన అనుచరులు పోలీసులతో ఘర్షణపడి వారిపై దాడి చేసిన వీడియో క్లిప్పింగులు ఎక్కడా బయటపెట్టలేదు. ఈనెల15న అర్ధరాత్రి కృష్ణలంక పీఎస్‌పై ఎంపీ నందిగాం సురేష్, అతని అనుచరులు మూకుమ్మడిగా దాడి చేసి, స్టేషన్‌లోని ఫర్నిచర్‌ను ధ్వంసం చేయడంతోపాటు ఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్‌పై కూడా దాడులు చేశారు. కానీ అవేమీ జరగలేదని, పోలీసులదే పూర్తిగా తప్పుందని, ఎస్ఐ నందిగాం సురేష్ అనుచరుడిని కొట్టిన వీడియో క్లిప్పింగ్స్‌ను ఎడిట్ చేసి సోషల్ మీడియాలో ట్రోల్ చేశారు. ట్రిపుల్ రైడింగ్‌తో పాటు ర్యాష్ డ్రైవింగ్ చేస్తున్న ఎంపీ మేనల్లుడిని ఎస్ఐ ఆపగా వారు దురుసుగా ప్రవర్తించారు. దీంతో ఎస్ఐ వారిని మందలించడంతోపాటు నాలుగు దెబ్బలు వేసి వారిని పీఎస్‌కు తీసుకువచ్చారు. దీన్ని ఎంపీ అనుచరుల్లో ఒకరు వీడియో తీశారు. కానీ కృష్ణలంక పీఎస్‌లో ఎంపీ అనుచరులు ఎస్ఐని దుర్భాషలాడుతూ, హెడ్ కానిస్టేబుల్‌పై దాడి చేయడాన్ని వీడియో తీసిన కానిస్టేబుల్ సెల్ ఫోన్ తీసుకుని వెళ్లిపోయారు. కేవలం ఎస్ఐ మందలించి, చేయిచేసుకున్న వీడియోను సోషల్ మీడియాలో పోస్టు చేయడం పట్ల పోలీసులు తప్పుపడుతున్నారు. దీనిపై ఇప్పటి వరకు విచారణ జరగలేదు. ఎంపీ అనుచరులపై కేసు నమోదు చేయలేదు.

## సిఎం జగన్‌పై అనుచిత వ్యాఖ్యలో

**పశ్చిలో అయ్యన్నపై కేసు నమోదు**

ఏలూరు,ఫిబ్రవరి22 : టీడీపీ సీనియర్ నేత, మాజీమంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడుపై పశ్చిమ గోదావరి జిల్లా నల్లజర్ల పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. ఈ నెల 18న నల్లజర్లలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి అయ్యన్నపాత్రుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సభలో అయ్యన్నపాత్రుడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిని అసభ్యపదజాలంతో దూషించారని స్థానిక వైసీపీ నేత రామకృష్ణ నల్లజర్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు పోలీసులు.. టీడీపీ నేత అయ్యన్నపాత్రుడిపై కేసు నమోదు చేశారు. అయ్యన్న చేసిన వ్యాఖ్యలపై వైసీపీ నేతలు మండిపడుతున్నారు. అయ్యన్న నీ స్థాయి తెలుసుకో అంటూ వైసీపీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు వార్నింగ్ ఇచ్చారు. అడ్డగోలుగా మాట్లాడితే నాలుక చీరేస్తానంటూ ధ్వజమెత్తారు. గతంలో బట్టిలిప్పు రికార్డింగ్ డ్యాన్స్ వేశారు గుర్తుందా అంటూ ఘాటుగా విమర్శించారు. తమ సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తగిన బుద్ధి చెబుతాం అంటూ తలారి పేర్కొన్నారు.

## త్వరలో 10 వేల కొత్త పోస్టులు

హైదరాబాద్, ఫిబ్రవరి 22, తెలంగాణలో ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగులకు త్వరలోనే శుభవార్త అందనుంది. రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల పాఠశాలలు, కాలేజీల్లో దాదాపు 10వేల పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలుస్తోంది. కొత్త జోనల్ విధానంపై ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే వీటిని భర్తీ చేయాలని అధికారులు భావిస్తున్నారు. ఈ పోస్టుల్లో 1,250 పైగా జూనియర్ లెక్చరర్ పోస్టులు ఉండగా.. భాషా పండితులు, పీఈటీలు కలిపి మరో 1,200 ఉన్నాయి. వీటి భర్తీ కోసం ఇప్పటికే ప్రభుత్వానికి సొసైటీలు ప్రతిపాదనలు పంపాయి. ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే నోటిఫికేషన్లు ఇవ్వనున్నాయి.తెలంగాణలో మొత్తం 970 గురుకుల పాఠశాలలు ఉన్నాయి. వీటిలో అడ్మినిస్ట్రేటివ్ పోస్టులతో పాటు ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో అదనంగా గుర్తించిన బోధన సిబ్బంది పోస్టులన్నీ కలిపి పది వేలకుపైగా ఉన్నట్లు తెలుస్తోంది.

# ఆర్టీసీ బస్సులో మహిళ ప్రసవం

## తల్లి బిడ్డ క్షేమం

అనంతపురంఅనంతపురం జిల్లా మడకశిర గ్రామానికి చెందిన గీత నిండు గర్భిణీ హిందూపురం నుండి కదిరి కి ఆర్టీసీ బస్ లో ప్రయాణం చేస్తున్న సమ యంలో మధ్యలో గోరంట్ల దాటిన మూడు కిలోమీటర్లు తరువాత మహిళకు ఉన్న ఫలానా తీవ్రస్థాయిలో నొప్పులు వచ్చాయి. తరువాత ఆమె బస్సు లోనే మగబిడ్డకు జన్మనిచ్చింది. వెంట ఎవరూ లేకపోవడంతో ఆర్టీసీ బస్సు డ్రైవర్ లక్ష్మీనారాయణ కండక్టర్ మారెప్ప వెంటనే స్పందించి 108 సమాచారం ఇవ్వగా గోరంట్ల వాహనం అప్పటికే మరొక కేసులో ఉ న్నందువలన ఓబులదేవరచెరువు 108 రావడానికి లేట్ కావడంతో ఆర్టీసీ సిబ్బంది ఉన్నత అధికారులకు సమాచారంఅం దించారు .మానవతా దృక్పథంతో ఆలోచించిన ఉన్నతాధికారులు వెంటనే ఆర్టీసీ బస్సులో దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్లాలని ఆదేశించారు. సమాచారం అందుకున్న ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్ హుటాహుటిన ఆర్టీసీ బస్సులోనే ప్రసవం అయిన మహిళను కొంతమంది మహిళలు సహకారంతో గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చి వెంటనే ఆసుపత్రిలో చేర్పించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం తల్లి బిడ్డను 108 వాహనంలో ఆమె సొంత గ్రామానికి పంపించారు. ఈ సందర్భంగా ప్రజలు కండక్టర్ ను డ్రైవర్ ను అభినందించారు..

# టేకు తోటలో అగ్ని ప్రమాదం?

విశాఖపట్నం విశాఖపట్నం జిల్లా రోలుగుంట మండలం ఎం కె పట్నం పంచాయతీ పెద్ద పేట గ్రామ సమీపంలో వుబ్లేసు మరియు టేక్ తోటలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఊరికి అతి సమీపం కావడంతో గ్రామస్తులు భయభ్రాంతుల కు గురయ్యారు. విమ్మంటే సమీప కరెంట్ ఆఫీస్ కి ఫోన్ చేసి లైన్ ఆఫ్ చేయించడం జరిగింది.తర్వాత నర్సీ పట్నం అగ్నిమాపక సిబ్బందికి ఫోన్లో సంప్రదించగా అతి తక్కువ సమయం లోనే హుటాహుటిన తరలి వచ్చారు. కానీ అగ్నిమాపక వెహికల్ హైట్ గా ఉండడంతో ఎదురుగా గ్రామదేవత గుడి ముందు రోడ్డుకు అడ్డంగా పందిరి ఉండడం చే వాహనం వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. విమ్మంటే అగ్నిమాపక సిబ్బంది నడుచుకుంటూ అగ్ని ప్రమాద స్థలానికి చేరుకుని పెద్ద పేట యువత సహాయంతో మంటలను అదుపు చేశారు. యువత సహాయం చేసినందుకు అగ్నిమాపక సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

# టీడీపీ, వైకాపా నేతల మధ్య ఘర్షణ కౌన్సిలర్ కు గాయాలు

ఉయ్యూరుకృష్ణాజిల్లా ఉయ్యూరులో వివాదం నెలకొంది. టీడీపీ ,వైసీపీ కార్యకర్తల మధ్య ఘర్షణ చేలరేగింది. 10వ వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్ పై వైసీపీ కార్యకర్త హరీష్ వర్గీయులు దాడి చేసారు. ఈ ఘటనలో శ్రీనివాస్ కి గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గులాబీ బాస్ ఐడియాలు కొలిక్కి వచ్చేనా...

హైదరాబాద్ ఫిబ్రవరి 22, దేశంలో రాజకీయాల గతిని మార్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు తెలంగాణ సీఎం కేసీఆర్. బీజేపీ నిరంకుశ విధానాలు, ప్రస్తుత రాజకీయాలు, భవిష్యత్ కార్యాచరణపై వివిధ రాష్ట్రాల సీఎంల మద్దతు కూడగడుతున్నారు కేసీఆర్. తన పోరును జాతీయ స్థాయికి తీసుకెళ్లే వ్యూహంలో భాగంగా ముంబైలో మహారాష్ట్ర సీఎం ఉద్ధవ్ ఠాక్రేతో ఆదివారం కీలక సమావేశం నిర్వహించారు. దాదాపు రెండు గంటలకుపైగా జరిగిన సమావేశంలో వీరిద్దరి మధ్య పలు అంశాలు చర్చించారని తెలుస్తోంది. కేంద్ర ప్రభుత్వ విధానాలపై కేసీఆర్, ఉద్ధవ్ ఠాక్రే మధ్య చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ప్రస్తుత రాజకీయాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు.బీజేపీకి ప్రత్యామ్నాయంగా ఎదగడానికి తీసుకోవాల్సిన చర్యలపై వీరు మాట్లాడుకున్నారు. భేటీ అనంతరం వీరిద్దరూ మీడియా సమావేశం నిర్వహించారు. ఓ మంచి కార్యక్రమానికి తొలి అడుగు పడిందన్నారు సీఎం కేసీఆర్. త్వరలోనే నేతలమంతా హైదరాబాద్‌లో కలుస్తామని చెప్పారు. మహారాష్ట్ర సీఎం ఉద్ధవ్ ఠాక్రేతో జరిగిన చర్చల్లో అన్ని విషయాలపై ఏకాభిప్రాయానికి వచ్చామని కేసీఆర్ అన్నారు. ఉద్ధవ్ ఠాక్రేతో చర్చలు సానుకూలంగా సాగాయని చెప్పారు. ఇకపై అన్ని విషయాల్లో కలిసికట్టుగా ముందుకు వెళ్లాలని నిర్ణయించామన్నారు కేసీఆర్. ప్రస్తుతం దేశరాజకీయాల్లో మార్పు రావాల్సిన అవసరం ఉందన్న సీఎం.. దేశంలో అతిపెద్ద పరివర్తన రావాలన్నారు. దేశ యువతను సరైన దిశలో ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత తమపై ఉందని చెప్పారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం శివాజీ మహరాజ్, బాల్‌ఠాక్రే ఇచ్చిన స్ఫూర్తితోనే పోరాడాలని అనుకుంటున్నట్లు చెప్పారు.ఇప్పటికే తమిళనాడు సీఎం స్టాలిన్ ,కేరళ సీఎం పినరయి విజయన్ లను కలసిన కేసీఆర్. బీజేపీ వ్యతిరేక పోరాటంలో క్రియాశీలక పాత్ర పోషిస్తానని ప్రకటించారు. సీఎం మమతా బెనర్జీతోనూ ఆయన చర్చలు జరపనున్నారు.

# నాటు తూపాకుల కలకలం

విశాఖపట్నం విశాఖ ఏజెన్సీ చింతపల్లిలో నాటు తుపాకులు కలకలం రేపాయి.జీకే వీది మండలంలో పలు చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు వారి వద్ద నుంచి నాటు తుపాకులను స్వాదీనం చేసుకున్నారు.జీకే వీధి మండలం దారాలమ్మ ఘాటి లో గత ఏడాది కాలం నుంచి వరుస చోరీలు జరుగుతున్నాయి.దీనిపై ఫిర్యాదు అందుకున్న పోలీసులు ఐదు బృందాలుగా ఏర్పడి ప్రధాన నిందితుడైన సుజయ్ మండల్ తో పాటు మరో వ్యక్తి నరేష్ మండల్ అరెస్టు చేశారు.వీళ్లు మన్యంకొండ మల్కన్ గిరి జిల్లా ఒడిస్సా రాష్ట్రానికి చెందిన వ్యక్తులుగా గుర్తించారు.వీరి వద్దనుండి మూడు తుపాకులను స్వాధీనం చేసుకున్నారు ప్రధాన నిందితుడైన సుజయ్ మండల్ పై 17 కేసులు ఉన్నట్లు ఏ.ఎస్.పి తుషార్ డూడి తెలిపారు.

# ఆశల ఆందోళన

గాజువాక ఫిబ్రవరి 22, కనీస వేతనాలకై రాష్ట్ర వ్యాప్తంగా ఆశ కార్యకర్తలు చేస్తోన్న ఆందోళనలో భాగంగా విశాఖ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం ముట్టడికి పిలుపు నిచ్చిన నేపథ్యంలో ఆయా మండలాల్లో పని చేస్తున్న ఆశ కార్యకర్తలను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు.పెదగంట్యాడ నుంచి బయలుదేరిన ఆశ కార్యకర్తలను న్యూ పోర్ట్ పోలీసులు స్టేషన్ కి తరలించారు.ఈ సందర్భంగా సీఐటీయూ నాయకుడు కొవిరి అప్పలరాజు,ఆశ కార్యకర్తలు ఎన్ హేమలత,జి కుమారి,పి సోమేశ్వరి మాట్లాడుతూ నూతన పీఆర్సీ విధానాన్ని అనుసరించి కనీస వేతనం 15 వేలు చేయాలని డిమాండ్ చేశారు.

# యాక్టివ్ పాలిటిక్స్‌కు గంటా దూరం...



విశాఖపట్టణం, ఫిబ్రవరి 22, (న్యూస్ పల్స్) మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు. టీడీపీ ఎమ్మెల్యే. సైకిల్ పార్టీతో సుదీర్ఘ అనుభవం ఉన్న కాపు నేత. అధికారంలో ఉన్నా లేకపోయినా ఎప్పుడూ వార్తల్లో నిలిచేందుకు తాపత్రయపడతారు. ఈక్వేషన్లు, కేలిక్యూలేషన్లతో రాజకీయాలను తన చుట్టూ తిప్పుకోవాలనే ఆత్రం ఆయనలో కనిపిస్తుంది. ప్రస్తుతం విశాఖ ఉత్తర నియోజకవర్గం నుంచి ఓంగా ఉన్న ఆయన రాజకీయ స్తబ్ధత పాటిస్తున్నారు. పార్టీకి, ప్రజలకు పెద్దగా అందుబాటులో ఉండటం లేదు. నార్త్ బాధ్యతలను ఇంఛార్జ్ చేతుల్లో పెట్టి యాక్టివ్ పాలిటిక్స్‌కు దూరం జరిగినట్టు కనిపించారు. కానీ.. ఉఎంఅ ఎన్నికల్లో అధినాయకుడితో కలిసి ప్రచారం చేసిన తర్వాత.. పార్టీకోసం బహిరంగ వేదికలపైకి వచ్చిన సందర్భం లేదు.గంటాకు టీడీపీ హైకమాండ్‌కు మధ్య దూరం పెరిగిందనే భావన ఉంది. అది నిజమే అన్నట్టు ఆయన వైఖరి ఉంటోంది. ఉత్తరాంధ్రలో పార్టీ పటిష్టత, భవిష్యత్ ప్రణాళికల కోసం చంద్రబాబు ఎమ్మెల్యేలతో ముఖాముఖీ సమావేశం అవుతున్నారు. ఆ భేటీ కోసం ఎన్టీఆర్ భవన్ నుంచి గంటాకు పిలుపు వచ్చింది. డేట్.. టైమ్ ఫిక్స్ అయ్యాక ఆఖరి నిముషంలో అధినేతతో భేటీ వాయిదా వేసుకున్నారు గంటా. దీనికి ఆయన దగ్గర బలమైన కారణాలు ఏవీ కనిపించలేదు. దీంతో అసలు ఏం జరుగుతుందనే ఉత్సుకత రాజకీయ వర్గాల్లో రేకెత్తింది.చాలా కాలంగా గంటా శ్రీనివాస్ పక్కపార్టీలవైపు చూస్తున్నారనే ప్రచారం నలుగుతోంది. మొదట్లో వైసీపీలో చేరేందుకు గట్టి ప్రయత్నాలు చేసినా వర్కవుట్ కాలేదు. మంత్రి అవంతి, ఎంపీ విజయసాయిరెడ్డి వంటి వారు బహిరంగ వేదికలపైనే వ్యతిరేకించారు. ఆ తర్వాత టీడీపీలోనే కొనసాగాలని నిర్ణయించుకున్న గంటా.. మధ్యలో కాస్త యాక్టివ్ రోల్ తీసుకునేందుకు ప్రయత్నించారు. తాజాగా అధినేతతో సమావేశానికి గంటా డుమ్మాకొట్టడం వెనక అసలు కారణాలపై ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. త్వరలో చంద్రబాబును వ్యక్తిగతంగా వెళ్లి కలవాలనే ఆలోచనలో భాగంగానే మీటింగ్‌కు హాజరు కాలేదని గంటా సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. అయితే.. అసలు సంగతి ఖచ్చితంగా వేరే ఉ ందనేది వినికిడివచ్చేవారం మెగాస్టార్ చిరంజీవితో గంటా భేటీ కానున్నారు. వీరిద్దరి మధ్య చాన్నాళ్లుగా అనుబంధం ఉంది. ఈసారి భేటీ పూర్తిగా రాజకీయ చర్చలకు సంబంధించిందేనని భోగట్టా. వచ్చే ఎన్నికల నాటికి జనసేన, తెలుగుదేశం జట్టుకట్టే సంకేతాలు కనిపిస్తున్నాయి.క్షేత్రస్థాయిలో ఇప్పటికే రెండుపార్టీలు ఒక అవగాహనకు వచ్చేసినట్టే చెబుతున్నారు. ఈ తరుణంలో రాజకీయంగా క్రియాశీలకంగా వ్యవహరించాలనేది గంటా ఆలోచనట. కాపు సామాజికవర్గం నాలుగురోడ్ల కూడలిలో రాజకీయ అవకాశం కోసం ఎదురు చూస్తోంది. అలాగని కొత్త పార్టీల వంటి ప్రయోగాలు చేసే అవకాశం, ఆస్కారం కనిపించడం లేదు. దీంతో సామాజికవర్గాన్ని జనసేనవైపు డ్రైవ్ చేయడం ద్వారా ఓటింగ్ శాతం పెంచుకోవడం కీలకమనే చర్చకు దారితీసింది. టీడీపీ, జనసేనల మధ్య సర్దుబాట్లు, ఓటింగ్ శాతం ఆధారంగా తన రాజకీయ భవిష్యత్‌ను నిర్ణయించుకోవాలనే ఆలోచనలో గంటా ఉన్నారట. అప్పటి వరకు ఆయన వెయింట్ అండ్ వాచ్ విధానంలో ఉంటారట

# మార్చి జీతాలు కష్టమేనా

విజయవాడ, ఫిబ్రవరి 22, (న్యూస్ పల్స్) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల ఫిబ్రవరి నెల జీతాలు మార్చి 1 న చేతి కొస్తాయా? ఫస్ట్' న కాక పోయినా కనీసం ఫస్ట్ వీక్' లో అయినా ఉద్యోగుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయా? అంటే అనుమానమే అంటున్నారు అధికారులు. అయితే, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి, ప్రభుత్వ ఉ ద్యోగుల జీతాలు, పెన్షన్ల చెల్లింపులలో జాప్యం జరగని సందర్భాలు చాలనే ఉన్నాయి. ఒక అదొక విధంగా అలవాటుగా మారి పోయింది. నిజానికి, సకాలంలో జీతాలు వచ్చిన సందర్భాల కంటే రాని సందర్భాలే ఎక్కువ అయ్యాయన్నా అది నిజమే కావచ్చును. అయితే ఇంతవరకు ప్రభుత్వ ఉ ద్యోగుల జీతాలు ఆలస్యంగా వచ్చాయంటే, దానికో లెక్కుంది.ఖానాకుబొక్కుంది.అవిధంగాఖజానా నిడుకోవ డంతో అక్కడా ఇక్కడా అప్పులు తెచ్చి, జీతాలు చెల్లిస్తూ వచ్చారు. అఫ్కోర్స్, ఇప్పుడు కూడా పరిస్థితి అదే అయినా, సకాలంలో అప్పు పుట్టినా పొరపాటున ఖజానాలో పైసలు ఉ ఒడి ఉన్నా, ప్రభుత్వంజీతాలు ఇవ్వాలనే అనుకున్నా, అది అయ్యే పని కాదని అంటున్నారు. అదేమంటే, అందుకు పీఆర్సీ తిరకాసులే కారణమని అంటున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఫిబ్రవరి కొత్త పీఆర్సీ ప్రకారం జీతాలు ఇవ్వాలి. అంటే, రాష్టం మొత్తంలో ఉన్న 4,96,875 మంది ఉద్యోగుల జనవరి జీతాలు 010 పద్దు కింద చెల్లించినట్లు ప్రక్రియ పూర్తి చేయాలి. అయితే, ఈ ప్రక్రియ అంత ఈజీ వ్యవహారం కాదు. మొత్తం జీతాల ప్రక్రియ పూర్తి చేయాలంటే, డ్రాయింగ్ డిస్‌బర్సుమెంటు అధికారులు , ఖజానా అధికారులు రెండు నెలల పనిని, ఐదే ఐదు రోజుల్లో పూర్తిచేయవలసి ఉంటుంది. అంతే కాదు, దానితో పాటుగా కొత్త వేతన సవరణ ప్రకారం స్కేళ్లు తయారుచేసి అదనంగా చేర్చాల్సినవి, వారి జీతం నుంచి మినహాయించినవి తేల్చి, వాటిని ఖజానా అధికారులకు సమర్పించాలి. ఈ మొత్తం పని ఫిబ్రవరి 25లోపు.. అంటే 5రోజుల్లో పూర్తి చేయాలని ఆర్థికశాఖ అధికారులు ఉత్తర్వులిచ్చారు. ఇది అయ్యే పని కాదు. సో..ఫిబ్రవరి జీతాలు సకాలంలో అందుకోవడం కష్టమే అవుతుందని అధికారులు అంటున్నారు. మరోవంక సాధారణంగా జీతాల బిల్లులు నిర్దిష్ట గడువులోపు సమర్పించకపోతే అనుబంధ జీతాల బిల్లులు ప్రతి నెలా 5 తర్వాత సమర్పించేందుకు ఆస్కారం ఉంటుంది. ఫిబ్రవరి జీతాలకు అలాంటి అవకాశం ఇవ్వలేదు. మొత్తం జీతాల ప్రక్రియ రెండు నెలల పని రాబోయే 5 రోజుల్లో పూర్తిచేసి సమర్పించకపోతే ఫిబ్రవరి జీతాలు సకాలంలో అందుకోవడం కష్టమే అవుతుందని అంటున్నారు. ప్రభుత్వం కొత్త పీఆర్సీని 2022 జనవరి నుంచి అమలు చేసింది. అప్పట్లో ఉద్యోగులు, డీడీవోల సహాయనిరా కరణ వల్ల కొత్త పీఆర్సీ జీతాల బిల్లులు సమర్పించలేదు. సవరణ ప్రకారమే ఇవ్వాలనే పట్టుదలతో వ్యవహరించింది. దీంతో 24,496 మంది డీడీవోలు చేయాల్సిన పనిని ఒక ఖజానాశాఖ డైరక్టర్ చేసేలా ఆదేశాలిచ్చి జీతాల పద్దు నుంచి కాకుండా సస్పెన్స్ ఖాతా ద్వారా జనవరి జీతాలు చెల్లించింది. దీంతో ఇప్పుడు ఆ రాష్ట్రంలోని డీడీవోలు వాస్తవంగా ఏ ఉద్యోగికి జనవరి జీతం ఎంత ఇవ్వాలో లెక్కకట్టాలి.ఈ ప్రక్రియ మొత్తం ఈ ఫిబ్రవరి 25 లోగా పూర్తి కావాలి .. కాదంటే, ఉద్యోగులు మార్చి నెలలో జీతాల కోసం చకోర పక్షల్లా ఎదురు చూడక తప్పదని ఉ ద్యోగులు నిట్టూరుస్తున్నారు.

# అన్న అలా... తమ్ముడు ఇలా.....



ఏలూరు, ఫిబ్రవరి 22, చావనైనా చస్తా, తల వంచేందుకు సిద్ధంగా లేను. వంగి వంగి దండాలు పెట్టేందుకు రాజకీయాల్లోకి రాలేదు. సాహసమే ఊపిరిగా వచ్చా". --జనసేనాని గర్జన.సమస్యలు వారే సృష్టిస్తారు. పరిష్కారం చూపించి మార్కులు కొట్టేస్తారు. ఎవరి దగ్గరా డబ్బు ఉ ఒడకూడదు. ఎంత పెద్ద వారైనా దేహీ.. దేహీ అని అడుక్కోవాలని అనుకుంటారు. అప్పుడే ఆయన ఈగో సంతృప్తి చెందుతుంది'' --జగన్-చిరంజీవి ఎపిసోడ్‌పై పవన్ ఫైర్.పవన్ కల్యాణ్ చించేశారు. జీవో 217 కాపీలను ప్రజలందరి ముందూ చించిపడేశారు. ఆయన చింపింది జస్ట్ పేపర్లు మాత్రమే కాదు. మరో 5 రోజుల్లో తన భీమ్లా నాయక్ సినిమా రిలీజ్ ఉంది. మూవీ రిలీజ్‌కు ముందు.. పీకే ఇలా జగన్‌ను చించేయడం మామూలు విషయం ఏమీ కాదు. అందుకు, ఫుల్ గట్స్ ఉండాలి. దమ్మున్నోడే అలా చేయగలడు. చావనైనా చస్తా.. తల వంచేదేలే.. వంగి వంగి దండాలు పెట్టేదేలే.. అంటూ సవాల్ చేశారు పవన్ కల్యాణ్. అన్నయ్యకు తమ్ముడికి ఎంత తేడా. జగన్‌ను కలిసిన చిరంజీవీ.. ఆయనకు దండాలు పెట్టి వేడుకున్నారు. అన్నయ్య జగన్‌రెడ్డిని అలా వేడుకుంటే.. తమ్ముడు పవన్ కల్యాణ్ మాత్రం చించిపడేశారు. జగన్‌రెడ్డిపై చిందులు తొక్కారు. జగన్‌రెడ్డి యాటిట్యూడ్ మీద తీవ్ర స్థాయిలో మండిపడ్డారు జనసేనాని. సమస్యలు వారే సృష్టిస్తారు.. పరిష్కారం చూపించి మార్కులు కొట్టేస్తారు.. ఎవరి దగ్గరా డబ్బు ఉండకూడదు.. ఎంత పెద్ద వారైనా దేహీ..దేహీ అని అడుక్కోవాలని అనుకుంటారు.. అప్పుడే ఆయన ఈగో సంతృప్తి చెందుతుంది.. అంటూ జగన్‌రెడ్డిపై పూనకం వచ్చినట్టు ఊగిపోయారు పవన్ కల్యాణ్.ఓవైపు టాలీవుడ్ వర్గాలంతా జగన్ నిర్ణయం కోసం ఉత్కంఠతో ఎదురుచూస్తున్నాయి. సినిమా టికెట్ల ధరల పెంపు జీవో ఎప్పుడెప్పుడు వస్తుందా అని టెన్షన్ పడుతున్నాయి. అలాంటిది.. మరో 5 రోజుల్లో భీమ్లా నాయక్ సినిమా రిలీజ్ ఉన్నా.. జగనన్న కావాలనే ఆ జీవో ఆలస్యం చేసే ఛాన్స్ ఉన్నా.. డోంట్‌కేర్ అంటూ.. తగ్గేదేలేదంటూ.. జగన్ ఈగోపై దారుణంగా దెబ్బకొట్టారు పవన్ కల్యాణ్. ఏం చేస్తారో చేసుకోండి అనేలా స్ట్రాంగ్ మెసేజ్ ఇచ్చారు. అన్నయ్య.. జగన్‌ను అలా వేడుకొని వస్తే.. తమ్ముడు జగన్‌రెడ్డిని ఇలా కెలకడం.. ఆసక్తికరంగా మారింది. జనసేనాని దూకుడుతో సినిమా టికెట్ల యవ్వారం.. మళ్లీ మొదటికొస్తుందా? అనే అనుమానం. ఎంతైనా.. పీకేనా.. మజాకా...అంటున్నారు.

# ఉత్తరాంధ్రలో గాడిన పడుతుందా...

విశాఖపట్టణం, ఫిబ్రవరి 22, ఉత్తరాంధ్ర జిల్లాలు రాజకీయ పార్టీల భవిష్యత్‌ను నిర్దేశిస్తాయి. ఇక్కడ సమీకరణాలు.. సీట్లు.. ఓట్లు అధికార-విపక్షాలకు అత్యంత కీలకం. ఒకప్పుడు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖజిల్లాల్లో టీడీపీదే హవా. ఇక్కడ బీసీ, కాపు సామాజికవర్గాలు ఎవరికి కొమ్ముకాస్తే వాళ్లే విజేతలు. గత ఎన్నికల్లో ఈ ఫార్ములాను గట్టిగా పట్టుకోవడమే కాకుండా పక్కాగా వర్కవుట్ చేసింది వైసీపీ. ఉత్తరాంధ్రలోని 34 అసెంబ్లీ స్థానాలకుగాను టీడీపీ గెలిచింది ఆరు చోట్లే. విజయనగరం జిల్లాను వైసీపీ క్లీన్‌స్వీప్ చేయగా.. శ్రీకాకుళంలో రెండు, విశాఖ సిటీలో నాలుగుచోట్ల సైకిల్ పార్టీ గెలిచింది. ఈ రెండున్నరేళ్లలో ఫ్యాన్ పార్టీ జోష్ తగ్గలేదు. అయితే అంతర్గతంగా మాత్రం నాయకత్వం మధ్య అనైక్యత పెరుగుతోంది. గ్రూప్ రాజకీయాల వేడిలో కొందరు ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు చలి కాచుకోవడం అధిష్ఠానం దృష్టికి వెళ్లింది.వైసీపీ ద్వితీయశ్రేణికి, కేడర్‌కు అండగా నిలవడం ద్వారా పార్టీ పటిష్టత కోసం పని చేయాల్సిన ఎమ్మెల్యేలు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారనే ఫిర్యాదులు ఎక్కువయ్యాయి. స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు అధికారపార్టీకి ప్రమాదకర సంకేతాలు పంపించాయి. మూడు జిల్లాల్లోనూ అసంతృప్తులు ఉండగా.. ఇటీవల పాయకరావుపేట, టెక్కలిలో విభేదాలు రోడ్డెక్కాయి. చాలా నియోజకవర్గాలలో ఆధిపత్య రాజకీయం శ్రుతిమించుతోంది. ఇందుకు నిదర్శనమే శ్రీకాకుళం జిల్లా పాతపట్నం పాలిటిక్స్. ఎమ్మెల్యే రెడ్డి శాంతి కుమారుడు శ్రావణ్ జడ్పీటీసీగా ఓడిపోయారు. ఇదే జిల్లాలో మిగతా అన్నిచోట్ల వైసీపీ గెలిచింది. ఇవన్నీ కొన్ని లెక్కలు మాత్రమే. అందుకే వైసీపీ హైకమాండ్ కీలక చర్యలకు ఉపక్రమించింది.నేతల మధ్య ఆధిపత్య పోరును కట్టడి చేయడం.. పార్టీ గెలుపుకోసం పోరాటం చేసిన వారిని గుర్తించి ప్రోత్సహించేలా నియోజకవర్గాల వారీగా సమీక్షలకు సిద్ధ అవుతోంది వైసీపీ. ఆ పని ఉత్తరాంధ్ర నుంచే శ్రీకారం చుట్టనుండగా ఆ బాధ్యతను ఎంపీ విజయసాయిరెడ్డి చేతుల్లో పెట్టింది హైకమాండ్. సీఎం ఆదేశాలకు అనుగుణంగా నియోజకవర్గాల వారీగా సమస్యలు తెలుసుకునేందుకు రాజకీయ సమీక్షలకు సిద్ధం అవుతున్నారు. అసెంబ్లీ కేంద్రాలకు వెళ్లినప్పుడు మూడు అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని దిశనిర్దేశం జరిగినట్టు వినికిడి. అలాగే ఆధిపత్య పోరుపైనా ఫోకస్ పెడతారట.ఈ నెల 22 నుంచి సమీక్షలు ప్రారంభమవుతాయని ఎంపీ విజయసాయిరెడ్డి సన్నిహిత వర్గాల సమాచారం. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను తక్షణమే పూర్తి చేయడం వంటి కంప్లీట్ టాస్క్ సాయిరెడ్డి చేతుల్లో పెట్టినట్టు పార్టీవర్గాల అంతర్గత చర్చ. ఇప్పటి వరకు ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలు మధ్య విభేదాలు ఉన్నప్పటికీ నేరుగా అధిష్ఠానానికి చెప్పుకునే వెసులుబాటు లేదు. ఉత్తరాంధ్రలో పార్టీకి బాధ్యుడిగా వ్యవహరిస్తున్న విజయసాయిరెడ్డి.. పార్లమెంట్ సమావేశాలు.. ఇతర పనులు కారణంగా బిజీగా ఉంటున్నారు. కొద్దికాలంగా ఆయన రాజకీయ దూకుడు పక్కన పెట్టి.. ప్రజా సమస్యలపై ఫోకస్ ఉంచారు. ఆయన నిర్వహిస్తోన్న ప్రజాదర్బార్‌కు విశేష స్పందన వస్తోందన్నది పార్టీ వర్గాల అభిప్రాయం.

# భయంతో మాన్యం ప్రజలు

పిసిసి ఛీఫ్ శైలజానాధ్



విశాఖపట్నం ఉత్తరాంధ్ర మన్యం బిక్కుబిక్కు మంటోంది. తమను మన్యంలో వుండ నివ్వరేమోనని భయంతో వారు బతుకుతున్నారని ఏపీసీసీ ఛీఫ్ శైలజానాథ్ ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం ఆస్తులను తన ఆర్థిక స్వార్థం కోసం గుప్పిట్లోకి తీసుకుంటోంది. వైసిపి కూడా అందుకు వంతపాడుతోంది. ఖాళీ భూములు కబ్జాకు గురవుతున్నాయి. కొండలు కూడా స్వాహా చేస్తున్నారని అయన అన్నారు. భూముల్ని తాకట్టు పెట్టడం, అదానీకి కట్టబెట్టడం జరుగుతోంది. ఎమ్మెల్యేలు, ఎమ్పీలు ప్రజా స్నేహితులా, ద్రోహులా తేల్చుకోవాలి. సిఎమ్ జగన్ కుక్కిన పేనులా వున్నారు. ఎమ్పీ లు, టిఏ, డీఏ లకోసం ఢిల్లీ వెళుతున్నారు. ప్రత్యేక ప్యాకేజి ఎజెండాలో పెట్టి తీసేస్తే చలనం లేదు. దొడ్డి దారిన బాక్సైట్ తవ్వుకుపోదామని చూస్తున్నారు.. మన్యంలో ఆరులైన్ల రోడ్డులు వేయడానికి సిద్దపడుతున్నారు. కరోనా పేరును వాడుకోవడం మీకు కలిసి వచ్చింది. మన్యాన్ని కాపాడుకుందామంటూ ఏప్రిల్ లో పాదయాత్రలు చేస్తామని అయన వెల్లడించారు.ఆ యాత్రలో రాహుల్ గాంధీ స్వయంగా పాల్గొంటారు. స్టీల్ ప్లాంట్ గురించి ఏపి ప్రభుత్వం మాట్లాడటం లేదు ఎందుకు. భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణం జరిగాక అమ్మేస్తారు. ఉ త్తరాంధ్రప్రజలు కలిసికట్టుగా పోరాటం చేయాలి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్ హామీలు, పునర్వ్యవస్థీకరణ చట్టంలో వున్న అంశాలను చిత్తశుద్దితో అమలు చేస్తామని అన్నారు.మోడీ ప్రభుత్వం పై అవిశ్వాస తీర్మానం పెట్టాలి. ఉభయసభల్లో ప్రస్తుత సమావేశాలగలో తన ఎమ్పీలతో తీర్మానం చేయించాలని అయన అన్నారు.

# కనుమరుగవుతున్న మయూరాలు

మడకశిర అనంతపురం జిల్లాలోని మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా ఈమధ్యన మయూరల సంఖ్య అధికమవడంతో గ్రామాలలో జనవాసాల మధ్య జీవించడం అలవరుచుకున్నాయి. అయితే పక్క రాష్ట్రాల నుండి వంట కలపచెట్లను నరికి బొగ్గుగా మామర్చి అధిక ఆదాయం పొందవచ్చన్న ఆలోచన నెపంతో పంజాబ్, రాజస్థాన్ రాష్ట్రాల నుండి వలస వచ్చిన ప్రజలు గ్రామాల బయటే వుంటూ మయూరాలను చంపి వాటిని భక్షిస్తున్నారు. తదనంతరం వాటి ఈకలను ముళ్లపొదలలో వేసి కాల్చివేస్తున్నారు. అందులోను వీరు వంట కలపచెట్లను నరికివేస్తున్న నేఫథ్యంలో గ్రామాలలో పేద ప్రజలకు వంట కలప దొరకడం గగనతరమవుతున్నది. ఈ మూలంగా మయూరాలు అంతమైపోతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు శ్రద్ధ వహించి వలస వచ్చిన వారిని వంటకలపను మరియు మయూరాలను నాశనం చేయకుండా వారి స్వస్థలాలకు పంపించేయాలనీ పలువురు ప్రజలు వాపోతున్నారు.

# నెల్లూరు చేరుకున్న గౌతం రెడ్డి భౌతికకాయం

నెల్లూరు గుండెపోటుతో తుదిశ్వాస విడిచిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి భౌతికకాయం సొంత జిల్లా నెల్లూరు చేరుకుంది. హైదరాబాద్ బేగంపేట ఎయిర్ పోర్ట్ నుంచి ప్రత్యేక నేవీ హెలీకాప్టర్లో గౌతమ్ రెడ్డి డెడ్బాడీని నెల్లూరుకు తీసుకువచ్చారు. నెల్లూరు పోలీస్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్కు తరలించారు. పరేడ్ గ్రౌండ్ నుంచి గౌతమ్రెడ్డి నివాసానికి ఆయన భౌతికకాయాన్ని మంత్రి అనిల్ కుమర్ తదితరులు దగ్గరుండి తరలించనున్నారు. ఇప్పటికే గౌతమ్ రెడ్డి ఇంటి దగ్గర విషాదఛాయలు అలుకుకున్నాయి. గౌతమ్ అభిమానులు, వైసీపీ కార్యకర్తలు, బంధువులు పెద్ద సంఖ్యలో అక్కడకు చేరుకున్నారు. అభిమాన నాయకుడికి కడసారి వీడ్కోలు పలికేందుకు భారీగా తరలివస్తున్నారు మేకపాటి అభిమానులు.రేపు ఉదయగిరిలో అధికార లాంఛనాలతో నిర్వహించే అంత్యక్రియలకు సీఎం జగన్, మంత్రులు, ప్రముఖులు హాజరవుతారు. అధికార లాంఛనాలతో నిర్వహించాలని ఇప్పటికే ప్రభుత్వం ఆదేశించగా.. ఉదయగిరి మెరిట్ ఇంజనీరింగ్ కాలేజీలో అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# మార్కెట్ ధరలకు అను గుణంగా భూముల ధరలు సవరణ



నంద్యాల ఫిబ్రవరి 22, ( విభారె) :- నంద్యాల రెవెన్యూ డివిజన్ లో భూములకు గల మార్కెట్ ధరలకు అనుగుణంగా ప్రభుత్వం కూడా భూముల ధరలు సవరించ బోతున్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రభుత్వ కార్యకలాపాల కొరకు భూసేకరణ చేసినట్లైతే ఆ భూ యజమానికి లాభం చేకూరుతుందని అన్నారు. భూమి ధరల సవరణ పైన ప్రజలు అభ్యంతరాలు ఉన్న లేక సూచనలను కూడా ప్రభుత్వానికి సమర్పించవచ్చు అని నంద్యాల సబ్ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్.జిల్లా రిజిస్ట్రార్ ఉషారాణి తెలిపారు. మంగళవారం నంద్యాల సబ్ కలెక్టర్ వారి కార్యాలయంలో.నంద్యాల రెవెన్యూ డివిజన్ లో ని భూములకు గల మార్కెట్ ధరలకు అనుగుణంగా ప్రభుత్వం కూడా భూముల ధరలను సవరించ బోతున సందర్భంగా నంద్యాల సబ్ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్.జిల్లా సబ్ రిజిస్ట్రార్ ఉషారాణి . నంద్యాల డివిజన్ లోని సబ్ రిజిస్ట్రార్ లు. నంద్యాల రెవెన్యూ డివిజన్ లోని తహసీల్దార్ లతో మరియు ఎంపీడీవో లతో సమీక్షా సమావేశం నిర్వహించారు..నంద్యాల సబ్ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్. మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా దాదాపుగా రెండు సంవత్సరాల నుంచి భూముల ధరలను సవరించ లేదని. ప్రస్తుతం భూముల ధరలను సవరించ బోతున్నారు అని అన్నారు. భూముల ధరలను సవరించి పాత ప్రభుత్వ ధర కంటే ఎక్కువ చేయడం వల్ల ప్రజలకు ఎన్నో లాభాలు కలుగుతాయని అన్నారు. ఎక్కడైనా ప్రభుత్వం ప్రభుత్వ కార్యకలాపాల కొరకు భూసేకరణ చేసినట్లైతే ఆ భూ యజమానికి లాభం చేకూరుతుందని ఈ ధరల సవరణ కూడా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రజలకు అనుగుణంగా డివిజన్లోని ప్రతి మండల స్థాయిలోమండలతహసీల్దార్ .ఎంపీడీవోలు .సంబంధిత సబ్ రిజిస్ట్రార్ లతో సమావేశం నిర్వహించి ప్రధాన రహదారి ప్రక్కన ఉన్నటువంటి భూములకు. మారుమూల ప్రాంతం లోని భూములకు అనుగుణంగా భూ ధరలను సవరించి ప్రతిపాదనలు పంపించాలన్నారు. భూమి ధరల పైన ప్రజలు అభ్యంతరాలు ఉన్న లేక సూచనలను కూడా రిజిస్టర్ వారి కార్యాలయంలో గాని తహసీల్దార్ వారి కార్యాలయంలో గానీ సబ్ లెక్టర్ కార్యాలయంలో కానీ సమర్పించవచ్చు అన్నారు. వాటిపై కూడా దృష్టి పెడతామన్నారు. భూముల విలువలు పెరగడం చేత రిజిస్టర్ కార్యాలయంలో స్టాంప్ డ్యూటీ కూడా పెరుగుతుందని ప్రభుత్వానికి రెవిన్యూ లబ్ది కూడా చేకూరుతుందని తెలియజేశారు.జిల్లా రిజిస్ట్రార్ ఉషారాణి మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా భూముల ధరలను సవరణ చేస్తుందన్నారు భూములకు మార్కెట్ లో ధరలు విపరీతంగా పెరిగాయని. అందుకు అనుగుణంగానే ప్రభుత్వం కూడా ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా భూములకు ప్రభుత్వ ధరలు సవరణ చేస్తుందని అందుకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులు సమావేశాలు నిర్ణయించుకొని భూములకు ధరల ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ డెవలప్మెంట్ అధికారి భాస్కర్. హౌసింగ్ ఈ ఈ మాధవరావు. హౌసింగ్ డిఈ సత్య రాజు .డివిజన్లోని తహసీల్దార్లు. డివిజన్లోని ఎంపీడీవోలు. నంద్యాల. సిరివెళ్ల. ఆళ్లగడ్డ. కోవెలకుంట్ల. పాణ్యం. అవుకు. బనగానపల్లి. బేతంచెర్ల. సబ్రిజిస్ట్రార్ కార్యాలయాల. సబ్ రిజిస్ట్రార్ లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలను తొలగించాలి

### టిఎన్ఎస్ఎఫ్

. ఎమ్మిగనూరు ఫిబ్రవరి 22, ( విభారె) పట్టణంలోని వీవర్స్ కాలనీలో ఉన్న గ్రౌండ్ లో అక్రమ నిర్మాణాలకు వ్యతిరేకంగా మంగళవారం నాడు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బివి జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ కమిటీ ఆధ్వర్యంలో సోమప్ప సర్కిల్ నందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా టీఎన్ఎస్ఎఫ్ నాయకులు మాదిగ నాగరాజు,సురేంద్ర రెడ్డి, రామానాయుడు మాట్లాడుతూ చేనేత పితామహుడు పద్మశ్రీ మాచాని సోమప్ప గారి వివర్స్ కాలనీ గ్రౌండ్ లో నిర్మించిన అక్రమ నిర్మాణాలను తొలగించి,గ్రౌండ్ అక్రమనలకు గురి కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని,లేని పక్షంలో అంచెలవారిగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ కమిటీ సభ్యులు గఫూర్, నీలకంఠ,ముస్తాక్,లతీఫ్, రాజు, సలీం,నరేంద్ర గౌడ్ , వీరభద్ర ఆచారి,రాజేష్ , రామంజి ,సెక్షవలి, ఖాజా, మాబాష, ఉరుకుందు,జిలాని తదితరులు పాల్గొన్నారు

# కార్పొరేట్ కబంధహస్తాల తో చేతి వృత్తులు నిర్వీర్యం



బద్వేలు ఫిబ్రవరి 22, ( విభారె).సాంప్రదాయ వృత్తులలో ఉపాధి లేక వలస కూలీలుగా మారిన చేతి వృత్తిదారులుకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ అనుకూల చట్టాలు చేయడం కారణంగా బహుళజాతి సంస్థల కారణంగా చేతి వృత్తులు వారి కబంధహస్తాల్లో ఇరుక్కొని చిక్కి శల్య మై పోయాయని సాంప్రదాయక వృత్తులను కాపాడుకోకపోతే మానవ మనుగడ లేకుండా పోతుందని చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా కన్వీనర్ వీర శేఖర్ పేర్కొన్నారు మంగళవారం బద్వేలు పట్టణంలోని సిపిఐ కార్యాలయం జే వి భవన్ నందు చేతి వృత్తిదారుల సమైక్య ఆంధ్ర ప్రదేశ్ బద్వేల్ నియోజకవర్గ కమిటీ సమావేశం కేశవ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.... చేతి వృత్తిదారులకు గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి లేక పట్టణ ప్రాంతాలకు వలసలు వెళ్లి ఆటో డ్రైవర్లుగా భవన నిర్మాణ కార్మికులుగా వ్యవసాయ కూలీలుగా మారిపోయి దుర్భర జీవితం గడుపుతున్నారని దశాబ్దాల కాలంగా తాతల ముత్తాతల నుండి సంక్రమించిన వృత్తులను వదులుకొని ఇలాంటి బ్రతుకులు ఏ విధంగా కొనసాగించారు అర్థం కాక బాధపడుతున్నారని కార్పొరేట్ వ్యవస్థలు యంత్రాల ద్వారా పనులు చేయించడం కారణంగా ప్రధానంగా రజక సౌర చేనేత వృత్తిదారులు ఇబ్బందులు పడుతున్నారని చేతి వృత్తిదారులకు రాష్ట్ర ప్రభుత్వం 50 సంవత్సరాల పైబడిన ప్రతి ఒక్కరికి మూడువేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని వారి వృత్తులలో రాణించడానికి ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు బద్వేల్ పట్టణంలో రజకుల దోబీ ఘాట్ ను సైతం కొంతమంది ఆక్రమించుకొని వారిని ఇబ్బంది పెడుతున్నారని సౌర వృత్తి దారులకు గత ప్రభుత్వ హయాంలో 100 అ యూనిట్ల వరకు విద్యుత్తును ఉచితంగా అందిస్తామని తెచ్చిన జీవో కు నేటి ప్రభుత్వంలో కూడా అమల


# ఆళ్లగడ్డలో దౌర్జన్యాలను పోలీసులు అరికట్టాలి

నంద్యాల ఫిబ్రవరి 22, ( విభారె) మనము ఉండేది ప్రజాస్వామ్యం లోనే ఉన్నామా లేక అరభి దేశాలలో ఉన్నామా ఈ దౌర్జన్యాలను చూసి అనిపిస్తోందని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఆళ్లగడ్డ లో ఆదివారం రాత్రి జరిగిన సంఘటన లో పోలీసులు మూడో నేత్రం అయిన సీసి పుటేజులు చూడడం మరచి పోయారని విమర్శలు వినిపిస్తున్నాయి . సీసి పుటేజుల ఆధారంగా ఏంత మంది దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది . కాని పోలీసులు ఇద్దరు మీద మాత్రమే కేసులు నమోదు చేశారన్నారు . ముగ్గురుకి దెబ్బ లు తగిలాయని ఇద్దరు వచ్చి ముగ్గురిపై దాడి చేయడం పలు అనుమానాలకు తావిస్తోందని పలువురు అంటున్నారు. పోలీసులు కేసు తప్పు దోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఇది ఎంత వరకు సమంజసమని పలువురు కాపు సామాజిక వర్గానికి చెందిన వారు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయం పై జిల్లా యస్ పీ గారు విచారణ జరిపించాలని కాపు సామాజిక వర్గానికి చెందిన వారు కోరుతున్నారు. ఆళ్లగడ్డ పట్టణంలోని ఆర్టీసీ బస్ డిపో సమీపంలో ఉన్నటువంటి టీ కొట్టును గత 25 సంవత్సరాలుగా నాగరాజు అనే వ్యక్తి నిర్వహించుకుంటున్నాడు.ఆళ్లగడ్డ పట్టణంలో ఇటీవల మున్సిపల్ అధికారులు

## బ్రతుకు బండి పై - వైసిపి పార్టీ నాయకుల దౌర్జన్యం

డ్రైనేజ్ కాలువ ఆధునీకరణ పనులలో భాగంగా మిగతా దుకాణాలలో పాటు నాగరాజు టి షాప్ ను కూడా తొలగించారు.అయితే అక్కడే నాగరాజు బండి ఏర్పాటు చేసుకుని టి అమ్ముకుంటు వ్యాపారం కొనసాగించే వాడు.ఎన్నో రోజులుగా ఆ స్థలం పై కన్నెసిన అధికార పార్టీ కౌన్సిలర్లు ఆజాద్, చక్రపాణి టీ కొట్టు ఎలాగైనా తన వశం చేసుకోవాలనే ఉద్దేశంతో పలుమార్లు నాగరాజును ఇక్కడి నుండి వెళ్లిపోవాలని బెదిరిస్తూ ఉండేవారని పలువురు చెబుతున్నారు. . బిఎక్కడి నుంచో వచ్చి ఇక్కడ వ్యాపారం చేసుకుంటూ ఇప్పటివరకు సంపాదించుకుంది చాలు నంటూ హుంకరించి బెదిరిస్తూ ఉండేవారని .అయినప్పటికీ నాగరాజు టీ షాప్ కొనసాగిస్తూనే వుండటంతో ఆదివారం రాత్రి అధికార పార్టీ నాయకుడు మరియు అతని అనుచరులు పదిమంది కలిసి నాగరాజు పై దాడి చేయడం పట్ల రైతు రాజ్యం పార్టీ అధ్యక్షులు బొగ్గుల గురప్ప మరియు జనసేన పార్టీ నాయకులు మైలేరి మల్లయ్య, బలిజ సంఘం నాయకులు . నల్లగట్ల బాలుడు, అడ్వకేట్ సుబ్బరామిరెడ్డి తదితరులు తీవ్రంగా ఖండించారు

# ఒక్క హిట్టు పడిందా చిక్కడం లేదు





టైమ్ వున్నప్పుడే అంతా సెట్ చేసుకోవాలి.. అవకాశం చిక్కినప్పుడే అనుకున్నది రాబట్టుకోవాలి. టైమ్ వచ్చినప్పుడే డిమాండ్ చేయాలి.. అన్నట్టుగా మారింది మన టాలీవుడ్ హీరోయిన్ ల పరిస్థితి. మన టాలీవుడ్ లో హీరోయిన్ ల షార్టేజ్ వుండటంతో అందుబాటులో వున్న హీరోయిన్ ల డిమాండ్ మామూలుగా వుండటం లేదు. ఫ్లప్ మూవీలో చేసినా.. కొంచెం ఫరవాలేదని బజ్ వినిపించినా మన వాళ్లు ఆయా చిత్రాల్లో నటించిన హీరోయిన్ వెంట పడుతున్నారు. ఎంత డిమాండ్ చేసినా మీరే కావాలంటూ ఫాలో అయిపోతున్నారు.దీంతో సదరు హీరోయిన్ లు తమ క్రేజ్ ని బట్టి భారీగానే డిమాండ్ చేస్తున్నారు. ఇలా డిమాండ్ చేస్తున్న వాళ్లలో ఒక్క హిట్టు పడిన వాళ్లున్నారు. అసలు హిట్టే లేని వాళ్లు కూడా వున్నారు. వాళ్లెవరో ఒకసారి చూద్దాం. హీరో శ్రీకాంత్ తనయుడు రోషన్ హీరోగా నటించిన చిత్రం ‘పెళ్లిసందఅ‘. దర్శకేంద్రుడు కె. రాఘవేంద్రరావు దర్శకత్వ పర్యవేక్షణలో గౌరీ రొనంకి డైరెక్ట్ చేసిన ఈ మూవీతో శ్రీలీల హీరోయిన్ గా పరిచయమైంది. అభినయం అంతకు మించిన అందంతో తొలి మూవీతో ఇండస్ట్రీ వర్గాల దృష్టిని ఆకర్షించింది. తొలి సినిమా మంచి విజయాన్ని సాధించడంతో మలి చిత్రంగా మాస్ రాజా రవితేజ సరసన నటించే ఛాన్స్ దక్కించుకుంది. బిగ్ ఆఫర్ రావడంతో రెమ్యునరేషన్ ని కూడా పెంచేసింది.టాలీవుడ్ లో పాథ్ బ్రేకింగ్ మూవీగా సంచలనం సృష్టించిన చిత్రం ‘అర్జున్ రెడ్డి‘. ఈ చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమయ్యారు షాలిని పాండే. తొలి చిత్రం హ్యూజ్ బ్లాక్ బస్టర్ గా నిలవడంతో షాలినికి ఆఫర్ల వెల్లువ మొదలైంది. అయితే ఆశించిన స్థాయిలో మాత్రం రాణించలేకపోయింది. అవకాశాల్ని కూడా మరింతగా పెంచుకోలేకపోయింది. కారణం షాలిని తన క్రేజ్ కి మించి డిమాండ్ చేయడమేనని తెలిసింది.విజయ్ దేవరకొండ హీరోగా నటించిన తొలి చిత్రం ‘పెళ్లి చూపులు‘. తరుణ్ భాస్కర్ డైరెక్ట్ చేసిన ఈ మూవీ జాతీయ స్థాయిలో పాపులర్ కావడమే కాకుండా ఉత్తమ డైలాగ్స్ పరంగా దర్శకుడికి అవార్డుని కూడా అందించింది. ఇదే చిత్రంతో రీతు వర్మ హీరోయిన్ గా పరిచయం అయింది. ప్రస్తుతం శర్వానంద్ తో కలిసి ‘ఒకే ఒక జీవితం‘ చిత్రంలో నటిస్తోంది. ఈమె కూడా సక్సెస్ లు ఆశించిన స్థాయిలో లేకపోయినా పారితోషికం మాత్రం భారీగానే డిమాండ్ చేస్తోందట.సుశాంత్ హీరోగా నటించిన చిత్రం ‘ఇచ్చట వాహనములు నిలుపరాదు‘. ఈ మూవీతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది మీనాక్షి చౌదరి. మాస్ రాజా రవితేజ ‘ఖిలాడీ‘లో అవకాశం రావడంతో ఆమె రేంజ్ ఒక్కసారిగా మారిపోయింది. ప్రస్తుతం అడివి శేష్ తో కలిసి ‘హిట్ : ద సెకండ్ కేస్‘లో నటిస్తోంది. ఓ తమిళ సినిమా కూడా కమిట్ అయిన మీనాక్షి చౌదరి ‘ఖిలాడీ‘ తరువాత పారితోషికాన్ని భారీగానే పెంచేసిందని నిర్మాతలని భయపెడుతోందని చెబుతున్నారు.ఇదే చిత్రంలో నటించిన డింపుల్ హయాతీ కూడా అందాల ఆరబోతకు రెడీ అంటూ నిర్మాతలని భారీగానే డిమాండ్ చేస్తోందట. ఇక ‘డీజే టిల్లు‘ సూపర్ హిట్ కావడం ఈ సినిమా ప్రచారంలో భాగంగా పుట్టు మచ్చల వ్యవహారంతో పాపులర్ అయిన హీరోయిన్ నేహా శెట్టి. తను కూడా డీజే టిల్లు హిట్ తో భారీగా పెంచేసిందని దీంతో అవకాశాలు ఇవ్వాలనుకున్న వాళ్లంతా పునరాలోచనలో పడిపోతున్నారని వార్తలు వినిపిస్తున్నాయి.

# శృతి హాసన్ బాగా ట్రోలింగ్ ఎదుర్కొన్న చిత్రం అదేనట..!

దక్షిణాది అగ్ర కథనాయికల్లో ఒకరైన శృతి హాసన్ ఇప్పుడు వరుస సినిమాలతో బిజీగా గడుపుతోంది. ఒకప్పుడు ఫ్లాప్ లతో ఐరన్ లెగ్ అనిపించుకున్న శ్రుతి.. ఆ తర్వాత రోజుల్లో బ్యాక్ టూ బ్యాక్ హిట్స్ అందుకుని లక్కీ హీరోయిన్ గా మారిపోయింది. ఆమె కెరీర్ లో గుర్తుండిపోయే సినిమాల్లో “ప్రేమమ్” ఒకటి. యువసామ్రాట్ అక్కినేని నాగచైతన్య హీరోగా సితార బ్యానర్ పై చందు మొండేటి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఘనవిజయం సాధించింది.చైతూ - శృతితో పాటుగా ఇతర నటీనటులు సాంకేతిక నిపుణులకు మంచి పేరు తెచ్చిపెటింది. ఇది మలయాళంలో బ్లాక్ బస్టర్ గా నిలిచిన ‘ప్రేమమ్’ చిత్రానికి




అధికారిక తెలుగు రీమేక్. అక్కడ సాయిపల్లవి పోషించిన పాత్రలో ఇక్కడ శృతిహాసన్ నటించింది. అప్పట్లో ఈ సినిమా ట్రైలర్ చూసిన తర్వాత శృతిని పెద్ద ఎత్తున ట్రోల్ చేసారు. సహజంగా నటించిన సాయి పల్లవి రోల్ కు న్యాయం చేయలేదని విమర్శించారు. కానీ ఫైనల్ గా ‘ప్రేమమ్’ విడుదలయ్యాక అందరూ శృతిని యాక్సెప్ట్ చేసారు.అయితే ‘ప్రేమమ్’ చిత్రం గురించి శృతి హాసన్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ప్రత్యేకంగా చెప్పుకొచ్చింది. “టాలీవుడ్ లో నన్ను బాగా ట్రోల్ చేసిన చిత్రం ఏదైనా ఉందంటే అది ‘ప్రేమమ్’. ఒరిజినల్ ‘ప్రేమమ్’ చిత్రానికి విశేష ఆదరణ లభించింది. మలయాళంలో సాయిపల్లవి చేసిన మలర్ పాత్రను తెలుగులో మీరు చేయండి అని చిత్రబృందం నన్ను సంప్రదించినప్పుడు ఆ పాత్ర బాగా నచ్చినా.. ఒక్క క్షణం మాత్రం చేయకూడదనుకున్నా. కాస్త ఆలోచించి ఓకే చెప్పేశా""ఎలాంటి తరహా పాత్ర అయినా సరే సవాలుగా స్వీకరించి.. నా శైలిలో చేయాలని మలర్ పాత్ర చేయడానికి ఒప్పుకొన్నా. ఎవరేమనుకున్నా నాకెందుకు అనుకున్నా. మలర్ పాత్ర నాకు బాగా నచ్చింది. అయితే సాయిపల్లవిని మరిపించేలా నటించాలని అనుకోలేదు. అయినా సరే విపరీతంగా ట్రోల్స్ చేశారు. అదృష్టం కొద్దీ ఆ సినిమా విజయం సాధించింది. ఇక ట్రోల్స్ ని పాజిటివ్ గా తీసుకుంటే ఎన్నో విషయాలు తెలుస్తాయి. ఇతరులతో మనల్ని మనం పోల్చుకోకూడదు. అలానే ఎవరైనా సద్విమర్శలు చేస్తే తప్పు.. నీకు నువ్వు ఎవరితోనూ పోల్చుకోకూడదు. ఇంకొకరి సలహాలు తీసుకోవాల్సిన అవసరం లేదు” అని శృతి చెప్పుకొచ్చింది.ఇకపోతే ‘అనగనగా ఓ ధీరుడు’ సినిమాతో టాలీవుడ్ లో అడుగుపెట్టిన శృతిహాసన్.. ‘ఓ మై ఫ్రెండ్’ ‘బలుపు’ ‘ఎవడు’ ‘గబ్బర్ సింగ్’ ‘రేసుగుర్రం’ ‘శ్రీమంతుడు’ వంటి సినిమాలతో విజయాలను అందుకుంది. అయితే ‘కాటమరాయుడు’ సినిమా తర్వాత కొన్నాళ్ళు తెలుగు ఇండస్ట్రీకి దూరమైంది. దాదాపు మూడేళ్ళ గ్యాప్ తర్వాత ‘క్రాక్’ - ‘వకీల్ సాబ్’ సినిమాతో ప్రేక్షకులను పలకరించింది.ప్రస్తుతం ప్రభాస్ - ప్రశాంత్ నీల్ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న ‘సలార్’ అనే పాన్ ఇండియా సినిమాలో హీరోయిన్ గా చేస్తోంది శృతి హాసన్. అలానే నందమూరి బాలకృష్ణ - గోపీచంద్ మలినేని కలయికలో వస్తోన్న ‘చఔఃఐ107’ సినిమాలోనూ నటిస్తోంది. ఆమె నటించిన బాలీవుడ్ చిత్రం ‘ది బెస్ట్ సెల్లర్’ ఇటీవల అమెజాన్ ప్రైమ్ లో విడుదలై ప్రశంసలు అందుకుంటోంది.

# తలా నుంచి బైక్ రేసింగ్ టిప్స్ అందాయట

కళ్లు చెదిరే బైక్ రేసింగ్ విన్యాసాలతో వలీమై ట్రైలర్ కట్టి పడేసిన సంగతి తెలిసిందే. రోడ్ల పై రయ్ మంటూ దూసుకెళ్లే గ్యాంగ్.. గాల్లో పల్టీలు కొట్టిస్తూ .. ఎదుటివారిని బురిడీలు కొట్టిస్తూ కార్తికేయ అండ్ గ్యాంగ్ ఆడే ఆట గగుర్పొడిచేలా కనిపించింది. అయితే ఇంతటి ప్రతిభా పాటవం ఎలా సాధ్యమైంది. నిజానికి బైక్ రేసింగ్ లో కార్తికేయకు ఆ రేంజు ఉందా? అంటే.. ఎస్.. ఉందని చెబుతున్నాడు ఈ యువహీరో. అయితే అథ్లెటిక్స్ రేసింగ్ లో ప్రావీణ్యం ఉన్న తలా అజిత్ నుంచి తాను టిప్స్ తీసుకున్నానని కూడా కార్తికేయ గుమ్మడి కొండ తెలిపారు.‘గ్యాంగ్ లీడర్‘ చిత్రంలో బైక్ ఛేజింగ్ రోల్ తో ఆకట్టుకున్న కార్తికేయ గుమ్మకొండ మరోసారి వలీమై చిత్రంలో అంతకుమించి అనేలా రేసర్ కం గ్యాంగ్ స్టర్ గా అడ్వెంచరస్ పాత్రతో మెరిపించనున్నాడు. అతడి పాత్ర ఈ చిత్రంలో అజిత్ తో పోటీపడుతూ కనిపించనుంది. అజిత్ కాప్ పాత్రలో నటిస్తుండగా.. కార్తికేయ విలన్ గా నటిస్తున్న ఈ చిత్రం ఫిబ్రవరి 24న పలు భాషల్లో విడుదల కానుంది.తాజా ఇంటర్వ్యూలో కార్తికేయ ఆశ్చర్యపోయే ఎన్నో విషయాల్ని తెలిపారు. “అజిత్ సార్ ఒక ప్రొఫెషనల్ రేసర్.. ఛేజింగ్ సన్నివేశాలలో అతనితో కలిసి పని చేయడం అద్భుతమైన శిక్షణా అనుభవం. నేను అతని నుండి బైక్ రేసింగ్ చిట్కాలను తీసుకున్నాను. అతను వంటతో సహా తన ఇతర అభిరుచుల గురించి కూడా మాతో మాట్లాడేవారు“ అని యువ నటుడు చెప్పారు.వలీమై చిత్రానికి హెచ్ వినోద్ దర్శకత్వం వహించారు. అతడు పూర్తి ప్రొఫెషనల్ అంటూ పొగిడేశారు కార్తికేయ. ఇంత భారీ బడ్జెట్ చిత్రంలో పనిచేయడం ఇదే మొదటిసారి అని చెప్పాడు. అజిత్ సర్ కి దర్శకనిర్మాతలకు కృతజ్ఞతలు తెలిపాడు. హీరోగా అవకాశాలొస్తున్నా విలన్ పాత్ర పోషించడం వల్ల ప్రత్యేక ప్రయోజనాలు ఉన్నాయని కూడా కార్తికేయ అన్నారు.“వలీమైలో నా పాత్ర నాకు చాలా నచ్చింది. ఇది యూనివర్సల్ కాన్సెప్ట్ కాబట్టి దేశవ్యాప్తంగా ప్రేక్షకులు సినిమాను ఆస్వాధిస్తారని నేను ఆశిస్తున్నాను“ అని కార్తికేయ తెలిపారు. ఈ చిత్రంలో హుమా ఖురేషి ప్రధాన నాయికగా కనిపించనుంది. యువన్ శంకర్ రాజా సంగీతం అందించగా... నీరవ్ షా సినిమాటోగ్రఫీ అందించారు. వాలిమైని బేవ్యూ ప్రాజెక్ట్స్ - జీ స్టూడియోస్ బ్యానర్ లపై బోనీ కపూర్ నిర్మిస్తున్నారు. తెలుగు-తమిళం- హిందీలో ఈ చిత్రం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా విడుదల కానుంది.దొంగా పోలీస్ ఛేజ్ లు గేమ్ నేపథ్యంలో ఇప్పటికే చాలా సినిమాలొచ్చినా వలీమై వేరు అని ఇది హెచ్.వినోద్ స్టైల్లో సాగే అడ్వెంచరస్ థ్రిల్లర్ అని ట్రైలర్ తో అర్థమైంది. ఇంతకుముందు విడుదలైన ట్రైలర్ ని కేవలం 30 నిమిషాల్లోనే 40లక్షల మంది వీక్షించడం ఒక రికార్డ్. దొరికినట్టే దొరికి చేజారిపోయే దొంగ కథతోనే ధూమ్ సిరీస్ ని రన్ చేయగా..బోనీ ఇప్పుడు అలాంటి స్టోరీతోనే అజిత్ హీరోగా ఈ చిత్రం తీసారు. ఇందులో పోలీస్ తో దొంగ ఆడే గేమ్ మరో లెవల్లో ఉంటుంది. మేధావులకు మస్కా వేసే అపరమేధోతనంతో దొంగ దొరక్కుండా తప్పించుకునే కాన్సెప్టు ఇది.తళా అజిత్ పోలీస్ ఆఫీసర్ గా నటించగా.. తెలుగు హీరో కార్తికేయ దొంగ గా నటించాడు. అజిత్ ధామ్ ని స్టైల్ ని ఎలివేట్ చేసిన ట్రైలర్ ఇది. కార్తికేయ రేసింగ్ ఎబిలిటీని హై ఎనర్జీని ఈ సినిమాలో చూపించినంతగా ఇంకెక్కడా చూపించరేమో అన్నంతగా కనిపించబోతున్నాడు. వలీమై ట్రైలర్ ఆద్యంతం కళ్లు తిప్పుకోనివ్వని ట్రీట్. వైట్ కాలర్ నేరగాడిగా డేర్ డెవిల్ ఫీట్స్ తో అడ్వెంచర్స్ తో దొంగతనాలు చేస్తూ పోలీసులను మట్టి కరిపించే నేర్పరిగా కార్తికేయ పాత్ర మరో లెవల్లో కనిపిస్తోంది. కార్తికేయ అండ్ గ్యాంగ్ అరాచకాలు రోబరీలను ఒక లెవల్లో తెరపై ఆవిష్కరించారు. ట్రైలర్ ఎంతో గ్రిప్పింగ్ గా సీట్ ఎడ్జ్ థ్రిల్లర్ మోడ్ లో ఆకట్టుకుంది. ఇక సినిమా ఆద్యంతం ఇదే టింజ్ ఉంటే ధూమ్ తరహాలో బాక్సాఫీస్ ని షేక్ చేయడం ఖాయంగా కనిస్తోంది.

# రూ. 6.5 కోట్లే దండగ.. మళ్లీ వైస్ కెప్టెన్సీనా!? ఎస్ఆర్‌హెచ్ ఫ్యాన్స్ గరం



ఐపీఎల్‌లో ఎవరికి అర్థం కాని జట్టు ఏదైనా ఉందంటే అది సన్‌రైజర్స్ హైదరాబాద్ మాత్రమే. ఎప్పుడు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుందనేది అంతుచిక్కదు. డేవిడ్ వార్నర్‌ను కెప్టెన్సీ పదవి నుంచి తప్పించడం నుంచి మొదలుపెడితే.. ఇటీవలే ముగిసిన ఐపీఎల్ మెగావేలం వరకు అదే తంతు ఎస్ఆర్‌హెచ్‌లో కనబడింది. వేలంలోనూ పెద్దగా పేరున్న ఆటగాళ్లను కొనుగోలు చేయని ఎస్ఆర్‌హెచ్.. ఫామ్‌లో లేని పూరన్‌కు రూ. 10 కోట్లకు పైగా చెల్లించడం.. అన్‌క్యాప్‌డ్ ప్లేయర్ అభిషేక్ శర్మకు రూ. 6.5 కోట్లు చెల్లించడమేంటని నోరెళ్లబెట్టారు. ఒక సుందర్ మినహా పెద్దగా చెప్పుకునే ఆటగాళ్లు ఆ జట్టులో లేకపోవడంతో సర్వత్రా విమర్శలపాలయ్యింది.తాజాగా వైస్‌కెప్టెన్సీ విషయంలోనూ ఎస్ఆర్‌హెచ్ వింత వైఖరిని ప్రదర్శిస్తోంది. కోట్లు పెట్టి కొన్న పూరన్‌ను కాదని ఆల్‌రౌండర్ అభిషేక్ శర్మను వైఎస్ కెప్టెన్‌గా ఎంపిక చేసే అవకాశమున్నట్లు సమాచారం. ఒక అన్‌క్యాప్‌డ్ ప్లేయర్‌కు అన్ని కోట్లు పెట్టడమే దండగ అనుకుంటే.. పైనుంచి మళ్లీ వైస్ కెప్టెన్సీ పదవి ఎందుకంటూ ఎస్ఆర్‌హెచ్ ఫ్యాన్స్ గరం అవుతున్నారు. ఐపీఎల్‌లోనూ అభిషేక్ శర్మ పెద్దగా రాణించింది లేదు. ఇప్పటివరకు 22 మ్యాచ్‌ల్లో 241 పరుగులు మాత్రమే చేశాడు. ఇక బౌలింగ్‌లోనూ 14 ఇన్నింగ్స్‌లో ఏడు వికెట్లు తీశాడు.ఇంకో విచిత్రమేమిటంటే.. వేలంలో అభిషేక్ శర్మ కోసం రూ. 10 కోట్లు పెట్టడానికైనా ఎస్ఆర్‌హెచ్ సిద్ధమైనట్లు వార్తలు వచ్చాయి. అతని బేస్‌ప్రైస్ రూ.20 లక్షలు మాత్రమే. గుజరాత్ టైటాన్స్, పంజాబ్ కింగ్స్ అతని కోసం పోటీ పడకుంటే భారీ ధర దక్కే అవకాశం ఉండేది కాదు. 2018 అండర్-19 ప్రపంచకప్ సాధించిన యంగ్ టీమిండియాలో అభిషేక్ శర్మ సభ్యుడిగా ఉన్నాడు. శుబ్‌మన్ గిల్, పృథ్వీ షాలు మంచి పేరు సంపాదించగా..అభిషేక్ మాత్రం ఆ తర్వాత నిలకడ చూపించలేకపోయాడు.

## టీమిండియా బౌలింగ్ కోచ్‌గా అజిత్ అగార్కర్!?

టీమిండియాకు కొత్త బౌలింగ్ కోచ్ రానున్నాడా? అంటే అవుననే అంటున్నాయి జాతీయ మీడియా వర్గాలు. భారత మాజీ పేసర్ అజిత్ అగార్కర్ ఈ బాధ్యతను తలకెత్తుకోనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. టీమిండియాలో కీలక సభ్యుడైన ఓ ఆటగాడు ఈ మేరకు అగార్కర్ పేరును బోర్డుకు సూచించినట్లు సమాచారం. వన్డే ప్రపంచకప్-2023 సన్నాహకాల్లో భాగంగా ఈ చర్చ తెరమీదకు వచ్చినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి టైమ్స్ ఆఫ్ ఇండియా కథనం వెలువరించింది.ఈ మేరకు... “ప్రస్తుతం భారత క్రికెట్ నిర్ణయాల్లో కీలక పాత్ర పోషించే ఓ సీనియర్ ఆటగాడు... వన్డే వరల్డ్‌కప్-2023 నేపథ్యంలో అగార్కర్ వంటి అనుభవజ్ఞుడు.. టీమిండియా బౌలర్లకు మార్గనిర్దేశకుడిగా ఉంటే బాగుంటుందని అభిప్రాయపడ్డాడు. నిజానికి మాంబ్రే మంచి బౌలింగ్ కోచ్. అతడు ఇండియా ఏ, అండర్ 19 ఆటగాళ్లను తీర్చిదిద్దడంలో తలమునకలై ఉంటే... అగార్కర్ సీనియర్లను చూసుకోవాలని భావిస్తున్నాడు” అని విశ్వసనీయ వర్గాలు తెలిపినట్లు పేర్కొంది. కాగా భారత మాజీ సీమర్ పారస్ మాంబ్రే ప్రస్తుతం టీమిండియా బౌలింగ్ కోచ్‌గా ఉన్న సంగతి తెలిసిందే.ఇక అగార్కర్ విషయానికొస్తే.. 44 ఏళ్ల ఈ టీమిండియా మాజీ బౌలర్.. ప్రస్తుతం టీవీ కామెంటేటర్‌గా ఉన్నాడు. బీసీసీఐ చీఫ్ సెలక్టర్ పదవికి పోటీ పడగా.. చేతన్ శర్మను ఆ పదవి వరించింది.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**